జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*






సంపుటి 12 సంచిక 142 విశాఖపట్నం శుక్రవారం 5 ఫిబ్రవరి 2021 8 పేజీలు వెల : 5.00







# బాధితుల పరిహారంపై దృష్టి పెట్టాలి..

## సీఎం అధ్యక్షతన స్టేట్ లెవల్ హైపవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ భేటీ



**తాడేపల్లి, ఫిబ్రవరి4 (ప్రజాపాలన)** : పెండింగ్ కేసులపై సత్వరం విచారణ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. సీఎం అధ్యక్షతన స్టేట్ లెవల్ హైపవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ భేటీ గురువారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు మేకతోటి సుచరిత, పినిపే విశ్వరూప్, ఆదిమూలపు సురేష్ , సీఎస్ ఆదిత్య నాథ్ దాస్, డీజీపీ గౌతమ్ సవాంగ్ పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు గురించి మీడియా సమావేశంలో మంత్రులు వివరించారు. బాధితులకు రావాల్సిన భూమి, ఇతర పరిహారాలు అందించాలని సీఎం సూచించారని మంత్రి పినిపే విశ్వరూప్ వెల్లడించారు. భూమి లేని చోట భూసేకరణ చేసైనా భూమి ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పారని ఆయన తెలిపారు. అట్రాసిటీ కేసులు పెట్టిన వారికి సత్వర న్యాయం అందించాలని సీఎం సూచించారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో సమీక్ష సమావేశం నిర్వహించాలని తమని సీఎం ఆదేశించారని విశ్వరూప్ వెల్లడించారు. కలెక్టర్లు, ఎస్పీలు కూడా వారానికి ఒకరోజు ఎస్సీ వాడల్లో పర్యటించాలని.. తద్వారా ప్రభుత్వం వారి వెంట ఉందని భరోసా కల్పించాలని సీఎం చెప్పారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఇదే మొదటి సమావేశమని, గత టీడీపీ ప్రభుత్వ పాలనలో చంద్రబాబు ఒక్కసారి కూడా సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. ఏడాదికి రెండు సార్లు జరగాల్సిన సమావేశం ఒక్కసారి కూడా జరగలేదని తెలిపారు. దళితుల పట్ల చంద్రబాబు చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చని మంత్రి విశ్వరూప్ విమర్శించారు.

### పోలీసులు వెంటనే స్పందిస్తున్నారు..

గతంలో పోలిస్తే ఎస్సీ,ఎస్టీ కేసులు తగ్గాయని హోంమంత్రి సుచరిత అన్నారు. విచారణ సమయం గతంలో

మిగతా 2లో..

# మోదీ సర్కార్‌కు ఊరట..

## కొత్త వ్యవసాయ చట్టాలకు అమెరికా మద్దతు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన) :** కేంద్రం తీసుకొచ్చిన మూడు కొత్త వ్యవసాయ చట్టాలపై ఓ వైపు రైతులు ఆందోళనలు చేపడుతుంటే.. మరోవైపు పలువురు అంతర్జాతీయ సెలబ్రిటీలు ఆందోళన చేపట్టిన రైతులకు మద్దతు తెలిపారు. దీంతో ఈ వ్యవహారం కేంద్రానికి కొంత ఇబ్బందిగా మారింది. అయితే మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలను అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) వంటి సంస్థలు కొనియాడాయి. తాజాగా అమెరికా కూడా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు మద్దతు తెలిపింది. వ్యవసాయ రంగంలో సంస్కరణలకు భారత్ చేపట్టిన చర్యల వల్ల ఇండియన్ మార్కెట్ విస్తరిస్తుందని అమెరికా అభిప్రాయపడింది. ఈ చట్టాల కారణంగా ప్రైవేట్ రంగం నుంచి పెట్టుబడులను ఆకర్షించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. భారత మార్కెట్ల సామర్థ్యాన్ని పెంచేలా, ప్రైవేటు రంగ పెట్టుబడులను ఆకర్షించేలా చేపట్టే చర్యలను అమెరికా స్వాగతిస్తోందని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. వ్యవసాయ రంగంలో భారత తీసుకొస్తున్న సంస్కరణల వల్ల అక్కడి రైతులకు మార్కెట్ పరిధి పెరుగుతుందని అన్నారు. శాంతియుత నిరసనలు అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్యానికి ముఖ్య లక్షణమని అన్నారు. ఎలాంటి విభేదాలనైనా చర్చలతోనే పరిష్కరించుకోవాలనే అంశానికి అమెరికా కట్టుబడి ఉందని

మిగతా 2లో..

# మాతృభాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## – ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన)** : మాతృభాష పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, అమ్మ భాషను కాపాడుకునేందుకు అధ్యాపకులు మొదలుకుని తల్లిదండ్రుల వరకూ అందరి కృషి అవసరమని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. గురువారం వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పలువురు తెలుగు భాషా ఆచార్యులు ఉపరాష్ట్రపతిని, ఢిల్లీలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విశ్వవిద్యాలయాల స్థాయిలో తెలుగు భాష అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పలు కార్యక్రమాల గురించి చర్చించిన ఆయన, ఆచార్యులకు సలహాలు, సూచనలు అందజేశారు. మాతృభాషను కాపాడుకుంటేనే సంస్కృతిని కాపాడుకోగలమన్న ఉపరాష్ట్రపతి, దీని కోసం ప్రభుత్వాలు చేపట్టే చర్యలతో పాటు, ప్రజలు కూడా భాగస్వాములు అయ్యేలా చూడాలని వారికి సూచించారు. తల్లిదండ్రుల నుంచి ఈ మార్పు మొదలు కావాలన్న ఆయన, తెలుగు భాష పట్ల ఈ తరం విద్యార్థులు మక్కువ పెంచుకునేలా చూడాలన్నారు. ఇందు కోసం తెలుగు ఆచార్యులు, తమ అనుభవాన్ని ఉపయోగించి

మిగతా 2లో..

# అమిత్‌షాను కలిసి టీడీపీ ఎంపీలు అబద్దాలు చెప్పారు: బాలశౌరి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన)** : కేంద్రమంత్రి అమిత్‌షాను కలిసి టీడీపీ ఎంపీలు అబద్దాలు చెప్పారని ఎంపీ బాలశౌరి ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అందితే జుట్టు, అందకపోతే కాళ్లు అన్నట్టు టీడీపీ నేతల తీరు ఉందని తప్పుబట్టారు. అమిత్‌షా తిరుపతి వచ్చినప్పుడు చెప్పుల దాడి ఘటనను ఎవరూ మరిచిపోలేదన్నారు. ఓటుకు నోటు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు పాత్రపై సీబీఐ విచారణ జరిపించాలని బాలశౌరి డిమాండ్ చేశారు. ఆలయాల మీద దాడుల్లో టీడీపీ నేతల అనుచరులే ఉన్నారని పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు. గత ప్రభుత్వం అమరావతిలో భారీ ఎత్తున అవినీతికి పాల్పడిందని, ప్రధాని మోదీని

మిగతా 2లో..

# డాక్టర్ ధనలక్ష్మి ఆరోగ్యంపై మంత్రి ఆరా..

## వైద్యారోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని



**విజయవాడ, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన)** : తీవ్ర అనారోగ్యానికి గురై చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒంగోలు రిమ్స్ డెంటల్ డాక్టర్ ధనలక్ష్మి ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని ఆరా తీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆమెను మెరుగైన వైద్యం కోసం మద్రాస్ అపోలో ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. కొద్దిరోజుల్లోనే డాక్టర్ ధనలక్ష్మి సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని మంత్రి ఆళ్ల నాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు. ఆమెఆరోగ్య పర్యవేక్షణకు ఒంగోలు నుండి

మిగతా 2లో..

# ఢిల్లీ ర్యాలీ మృతుడి సంతాప సభకు ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన)** : సాగు చట్టాలకు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనల్లో భాగంగా జనవరి 26న జరిగిన ట్రాక్టర్ ర్యాలీలో మరణించిన నవ్రీత్ సింగ్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పరామర్శించారు.. యూపీలోని రాంపూర్ జిల్లా దిబ్‌దిబా గ్రామంలో

మిగతా 2లో..






## బాధితుల పరిహారంపై దృష్టి పెట్టాలి..

(మొదటి పేజీ తరువాయి)

60రోజులు ఉంటే ఇప్పుడు 50 రోజులకు తగ్గిందన్నారు. అట్రాసిటీ కేసుల పై పోలీసులు వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. గతంలో 3.6 శాతం విచారణలు పూర్తయితే ఇప్పుడు 7 శాతానికి పెరిగిందని సుచరిత పేర్కొన్నారు.

**ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్‌ను మరింత బలోపేతం..**

ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్‌ను మరిం త బలోపేతం చేస్తామని మంత్రి ఆది మూలపు సురేష్ అన్నారు. బాధితుల పరిహారంపై దృష్టి పెట్టా లని సీఎం వైఎస్ జగన్ ఆదేశిం చారని తెలిపా రు. బాధితులకు ఇవ్వాల్సిన భూమి, ఇతర పరిహా రాలు అందించాలని, భూమి లేని చోట భూసేకరణ చేసైనా భూమి ఇవ్వాలని సూచించారని మంత్రి సురేష్ వెల్లడించారు.

## కొత్త వ్యవసాయ చట్టాలకు అమెరికా మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఇదిలా ఉంటే అమెరికాలోని పలువురు ప్రజాప్రతినిధులు రైతుల ఉద్యమానికి మద్దుతు తెలిపారు. భారత్‌లో కొత్త వ్యవసాయ సంస్కరణ చట్టాలను నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్నవారిపై తీసుకున్న చర్యల గురించి తాను ఆందోళన చెందుతున్నానని యూఎస్ కాంగ్రెస్ సభ్యురాలు హాలే స్టీవెన్స్ అన్నారు. భారత ప్రభుత్వం, రైతు సంఘాలు ప్రతినిధులు చర్చలు ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న రైతులకు పర్యావరణ ఉద్య మకర్త గ్రెటా థన్‌బర్గ్, పాప్ స్టార్ రిహన్నా లాంటి కొందరు ఇంటర్నేషనల్ సెలబ్రిటీలు సపోర్ట్ చేయడం సంచలనంగా మారింది. అయితే రైతుల ఆందోళనపై అంతర్జాతీయ ప్రముఖులు చేసిన వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా తప్పుబట్టింది. ఈ క్రమంలో కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టాలకు అమెరికా మద్దతు తెలపడం మోదీ సర్కార్‌కు ఊరట కలిగిస్తోంది.

## మాతృభాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

వినూత్న పద్ధతులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లు, మద్రాస్ విశ్వవిద్యాలయ ఆచార్యులు సంపత్ కుమార్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు విజయలక్ష్మి, ఆంధ్ర విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు సుబ్బారావు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవి ద్యాలయ ఆచార్యులు అరుణకు మారి, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులు వెలుదండ నిత్యానంద రావు ఉపరాష్ట్రపతిని కలిసిన వారిలో ఉన్నారు.

## అమిత్‌షాను కలిసి టీడీపీ ఎంపీలు అబద్ధాలు చెప్పారు: బాలశౌరి

(మొదటి పేజీ తరువాయి)

కలిసి గత ప్రభుత్వ అవినీతిపై దర్యాప్తు కోరతామని పిల్లి సుభాష్ తెలిపారు. ప్యాకేజీల కోసం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను నాశనం చేశారని ఎంపీ భరత్ మండిపడ్డారు. విజయవాడలో టాయిలెట్ల కోసం ఆలయాలను కూల్చారని భరత్ ఆక్షేపించారు.

## డాక్టర్ ధనలక్ష్మి ఆరోగ్యంపై మంత్రి ఆరా..

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా మత్తు వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్‌ను అందుబాటులోఉంచారు. స్పెషల్ కేసుగా తీసుకొని డాక్టర్ ధనలక్ష్మికి అత్యవసర వైద్యం అందించి ప్రాణాపాయం నుండి కాపాడడానికి అన్ని చర్యలు చేపట్టినట్టు మంత్రి ఆళ్ల నాని వెల్లడించారు. ప్రకాశం జిల్లా పామూరు మండలం భట్ల గూడూరు గ్రామానికి చెందిన డాక్టర్ ధనలక్ష్మి.. కోవిడ్ సమయంలో ఆరు నెలలు కాలానికి వైద్య సేవలు అందించడానికి తాత్కాలిక పద్ధతిలో ఒం గోలు రిమ్స్ హాస్పిటల్ డెంటల్ డాక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలను ఆమె నిర్వహిస్తున్నారు.

## ఢిల్లీ ర్యాలీ మృతుడి సంతాప సభకు ప్రియాంక గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

అతని కుటుంబం ఏర్పాటు చేసిన సంతాప సభకు గురువారం ప్రియాంక గాంధీ హాజరయ్యారు. నవ్రీత్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు ప్రియాంక. ప్రియాంక వెంట కాంగ్రెస్? పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్? లల్లు సహా పలువురు పార్టీ సీనియర్? నేతలు ఉన్నారు. కాగా, ఆస్ట్రేలియాలో ఉండే నవ్రీత్ కి కొన్నాళ్ల క్రితం ఆ దేశంలోనే పెళ్లి అయింది. అయితే తన పెళ్లి వేడుకను సెలబ్రేట్ చేసుకునేందుకు కొద్ది రోజుల క్రితం నవ్రీత్ స్వస్థలానికి వచ్చాడు. అయితే తన బంధువులు రైతుల ఆందోళనల్లో పాల్గొనడంతో తాను కూడా వారి వెంట వెళ్లాలి అని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో జనవరి-26న జరిగిన ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్నాడు. కానీ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి మరణించాడు. అంతకుముందు, నవ్రీత్? సంతాప సభకు వెళ్తుండగా ప్రియాంక గాంధీ కాన్వాయ్? ప్రమాదానికి గురైంది. రాంపుర్? వెళ్తుండగా ప్రియాంక కాన్వాయ్?.. జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు వీరేందర్? చౌదరి కారును ఢీకొట్టింది. వెంటనే కాన్వాయ్?లోని నాలుగు కార్లు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆమె సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.ప్రమాదం తర్వాత.. మంచు కారణంగా దారి సరిగా కనిపించడం లేదని డ్రైవర్? కారు ఆపగా ప్రియాంక కారు దిగి వస్త్రంతో అద్దాన్ని తుడిచారు. కొద్దిసేపటి తర్వాత దిబ్?దిబా గ్రామానికి వెళ్లారు.

## బీసీని సీఎం చేస్తాం: సోము వీర్రాజు



**విజయవాడ, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన) :** బీజేపీనే బీసీల అభ్యున్నతికి పని చేస్తోందని బీజేపీ అధ్యక్షుడు సో ము వీర్రాజు అన్నారు. బీసీలకు సం బంధించిన పలువురు సోము వీర్రా జును కలిశారు. ఈ సందర్భం గా సోము వీర్రాజు మాట్లాడుతూ బీసీల జపం చేసే టీడీపీ, వైసీపీ వెనుకబడి న వర్గాలకు చెందిన వ్యక్తిని సీఎంను చేయగలవా? అని ప్రశ్నించారు. బీసీని సీఎం చేసే దమ్ము ఒక్క బీజేపీకి మాత్రమే ఉందన్నారు. ఛాలెంజ్ చేసి బీసీని సీఎం చేస్తామని ఛాలెంజ్ చేసి చెబుతున్నానని అన్నారు.





# ఆఖరి రోజు అట్టహాసంగా వైసీపీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

### భారీ జనసందోహం మధ్య గోగులపాడు, కొనకంచివారిపాలెం గ్రామాల అభ్యర్థులుచే స్వయంగా నామినేషన్ దాఖలు చేయించిన శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి




**రొంపిచర్ల. ప్రజాపాలన :** పంచాయతీ పోరులో ఆఖరి రోజుకు చేరుకున్న నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గం పరిధిలో గల రొంపిచెర్ల మండలంలో కొనకంచివారిపాలెం, రొంపిచెర్ల, గోగులపాడు, తురిమెల్ల, అచ్చయ్య పాలెం గ్రామాల్లో వైసిపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేయు కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేరుగా అభ్యర్థులను కలుసుకుని రొంపిచెర్ల పంచాయతీ కార్యాలయం నందు గోగులపాడు సర్పంచ్ అభ్యర్థి ముంద్రు హరినారాయణ మరియు కొనకంచివారిపాలెం గ్రామ సర్పంచి అభ్యర్థి పొనుగోటి నాసరరావు నామినేషన్ల ప్రక్రియ లో పాల్గొని జరగబోయే స్థానిక ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని అభ్యర్థులందరికీ విజయాశీసులు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ప్రజలందరిని వైసిపి బలపర్చిన అభ్య ర్థులను మంచి మెజార్టీతో గెలిపించి తమ గ్రామాల అభివృద్ధికి సంక్షేమా నికి కృషి జరిగే విధంగా ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. తురిమెల్ల, అచ్చయ్య పా లెం, విప్పర్లపల్లి గ్రామ నామినేషన్ సెంటర్లకు వెళ్లి నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేలకోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం

### రహదారి భద్రత పాటించాలి – యస్. కె. సింగ్. ఆర్. ఓ. మోర్త్.





**నరసరావుపేట. ప్రజాపాలన :** 32 వ జాతీయ రహదారుల భద్రతా కార్యక్రమంలో భాగంగా తిరుమల ఇంజినీరింగ్ కాలేజీ లో మహిళా విద్యార్థులకు సెమినార్ నిర్వహించాము అని గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీషల్ సభ్యులు, రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు. ముఖ్యఅతిథిగా విజయవాడనుండి రీజినల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ సింగ్, భారత ప్రభుత్వం రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ వారు పాల్గొన్నారు. అని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేలకోట్ల రూపాయలు వెచ్చించి రహదారుల నిర్మాణం జరుగుతుంది అని రోడ్డు భద్రత గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి అని, గతంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు ఉండేవి అని నితిన్ గడ్కరీ ఆదేశాలు మేరకు ఒక నెల రోజులు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వ అధికారులు మరియు యన్ జి. ఓ



ల భాగస్వామ్యం తో అవగాహన కలిపిస్తున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై. వి. నారాయణ మాట్లాడుతూ ఇది జాతీయ స్థాయి కార్యక్రమము అని ముఖ్యంగా డ్రైవర్లు క్రమ శిక్షణ తో వాహనాలు నడపాలి అని పేర్కొన్నారు. కార్యక్రమనిర్వాహకులు ఆర్. కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం ప్రభావం ముందుగా మహిళ మీదనే పడుతుంది అని ఒక తల్లిగా, చెల్లిగా, భార్య గా, కూతురు గా తీవ్ర మనోవేదనకు గురి అవుతుంది అని ఈ మధ్య కాలం లో ఐదుగురు డాక్టర్లు రోడ్డు ప్రమాదంలో మరణించారు అని నెలరోజుల కార్యక్రమము నిర్ధేశించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారికి ధన్యవాదాలు తెలిపారు. ముందుగా రోడ్డు భద్రత పై షార్ట్ ఫిలిం వేసారు.ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ బస్సు డ్రైవర్ల కు రోడ్డు సిగ్నల్ చార్టులు అందజేశారు ఈ కార్యక్రమంలో యన్ జి. ఓ సభ్యులు బంగారయ్య, కోటేశ్వరరావు, బాషా, సాంబశివరావు వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రామన్నపేట సర్పంచ్ ఏకగ్రీవం



**వేటపాలెం, ప్రజాపాలన:** చీరాల నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నగారా మోగించిన ఏకైక పంచాయతి రామన్నపేట సర్పంచ్ ఎట్టకేలకు ఏకగ్రీవం కావడం జరిగింది. కరణం, ఆమంచికి సయోధ్య కుదర్చడంలో వైసీపీ నేతలు సఫలీకృతులయ్యారు. వైసీపీ నేతలైన ఎమ్మెల్యే కరణం బలరాం, మాజీ ఎమ్మెల్యే ఆమంచి, టీడీపీ ఇన్‌చార్జి యడం బాలాజీ తమ సత్తా చాటేందుకు సన్నద్ధమై ముగ్గురూ తమ మద్దతుదారులను పంచాయతీ ఎన్నికలకు పోటీలో ఉంచడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నామినేషన్ల ఉపసంహరనకు గురువారం సాయంత్రం 3 గంటల వరకూ ఉండటంతో మధ్యాహ్నం రెండు గంటల వరకూ 10 వార్డు సభ్యులు మాత్రమే నామినేషన్లను విత్‌డ్రా చేయడంతో త్రిముఖ పోటీ ఖామని అందరూ అనుకున్నారు. రెండున్నర గంటల సమయంలో కరణం వెంకటేష్, యడం బాలాజీ, ఆమంచి స్వాములు రంగంలోకి దిగి తమ అభ్యర్థులను నామిషేన్లను విత్‌డ్రా చేయించడంతో సర్పంచ్ అభ్యర్థిగా ఉన్న ఏడుగురిలో కందేటి రమణ ఒక్కరే మిగిలారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఆర్ ఓ చంద్రశేఖరరావు మాట్లాడుతూ రామన్నపేట పంచాయతీ ఎన్నికల కు సర్పంచ్ పదవి ఎస్టీ మహిళకు కేటయించగా అభ్యర్థులుగా 7గురు పోటీలో ఉండగా వారిలో తిరువీధుల ఆదిలక్ష్మి, మద్దాలి రేచల్ చెంచులక్ష్మి, నక్కా వెంకటేశ్వరమ్మ, చౌటూరి లక్ష్మి, కత్తి రమణ, చేవూరి పావనితో మొత్తం 6గురు నామినేషన్లు విత్‌డ్రా చేసుకోవడంతో కందేటి రమణ ఒక్కరే ఉన్నందున ఆమెను సర్పంచ్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు. 14 వార్డులకు గాను 74 మంది వార్డు సభ్యులుగా పోటీలో ఉండగా 40 మంది నామినేషన్లు ఉపసంహరించుకోగా 34 మంది పోటీలో ఉన్నారని, 8వ వార్డుకు చౌటూరి రాజ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, మిగిలిన 13 వార్డుల్లో ఎన్నికలు జరుతాయన్నారు. ఎంపీడీఓ కె. నేతాజీ, తహసీల్దార్ కె. లింగమహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బి. ప్రసాదరావు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చీరాల రూరల్ సీఐ ఎం. రోశయ్య, ఎస్సై కె. కమలాకర్, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## జనసేన, బిజెపిల నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం



**రాజుపాలెం, ప్రజాపాలన :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన, బిజెపిల సమన్వయ కమిటీ సమావేశం ఈరోజు రాజుపాలెం మండల కేంద్రంలో జరిగింది. రాజుపాలెం మండలానికి చెందిన జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట నర్సయ్య మరియు రాజుపాలెం మండల బిజెపి అధ్యక్షులు ఏపూరి రామయ్యల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ గ్రామ పంచాయతీలకు జరగబోవు ఎన్నికలలో అభ్యర్థుల ఎంపిక మరియు సంబంధిత విషయాలపై మండలంలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులతో చర్చించటం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పక్కాల సూరిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిశంకర్, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తవిటి భావనారాయణ, కొమ్మిశెట్టి సాంబశివరావు, నరసరావుపేట పార్లమెంటరీ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కట్టా శంకర్రావు, బొడాల సీతాదేవి, బిజెపి సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాస రావు, రాజుపాలెం మండలం జనసేన పార్టీ నుంచి కేదారి రమేష్, అంచుల అనేష్, గ్రంధి సదశివ రావు, ఉభయ పార్టీల కార్యకర్తలకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## తూతుమంత్రంగా ఎంక్వయిరీ




**కంచికచర్ల ఫిబ్రవరి 4 (ప్రజా పాలన) :** ప్రభుత్వ పాఠ శాలలో ఎంక్వయిరీ నీరుగార్చిన మండల విద్యాశాఖ అధికారి వివరాల్లోకి వెళితే కంచికచర్ల మండల పరిధి లోని వేములపల్లి ప్రభుత్వ పాఠశాలకు విధులకు ప్రధానోపాధ్యాయురాలు గైరు హాజరు అవుతున్న మ రియు నాడు-నేడు పనుల్లో అవకతవకలు జరుగు తున్నాయని గ్రామస్తుల ఆరోపణలకు పలు పత్రిక పే పర్ లో వార్తలు వచ్చినప్పటికీ పై అధికారులు స్కూల్ పై పరిశీలన జరపాలని సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొ బిలైజేషన్ ఆఫీసర్ కృష్ణాజిల్లా వారిచే బుధవారం స్కూల్ కు రావడం జరిగింది పాఠశాల నందు పత్రిక పేపర్లో వార్తవచ్చిన ఆధారంగా ఆఫీసర్ ఎంక్వయిరీ జరపక పోవడం గమనార్హం పాఠశాలలో టాయిలె ట్స్ కడిగిన విద్యార్థులను కనీసం ఒక్క ప్రశ్న కూడా ప్ర శ్నించిక పోవడం గమనార్హం విద్యాశాఖ అధికారి క నుసైగలో ఎంక్వయిరీ జరిగిందని గ్రామస్తులు అంటు న్నారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు భార్గవి విధులకు గైర్ హాజర్ అవుతున్నారని గ్రామస్తులు ప్ర శ్నించగా బయోమెట్రిక్ గాని హాజరు పట్టికను గాని పరిశీలించకుండానే ప్రధానోపాధ్యాయురాలకి అను కూలంగా రిపోర్టు రాయడం జరిగిందన్నారు ప్రధానో పాధ్యాయురాలు పాఠశాల విధులలో నిర్లక్ష్యంగా బా ధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుంటే ఇదంతా మం డల విద్యాశాఖ అధికారి కితెలియకుండానే జరుగు తుందా అని గ్రామస్తులు ఆరోపణ. ఉపాధ్యాయుల జాబు చార్ట్ లో మొదటిది అతి ముఖ్యమైనది స మయపాలన పాటించకుండా తాను ఇష్టానుసారం పాఠశాలకు వచ్చి తన ఇష్టానుసారం వెళ్లిపోతే బ యోమెట్రిక్ ఎందుకు విద్యాశాఖ అధికారులు నిద్రమ త్తులో ఉన్నారా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు ఇ లాంటి ఉపాధ్యాయులు వల్ల తమ పిల్లల బంగారు భవిష్యత్తు పాడవుతుందని గ్రామస్థులు వాపోతు న్నారు

# రైతాంగ ఉద్యమం పట్ల రాజ్యం చేపట్టే ఈ కాంక్రీట్ బారికేడ్ల నిర్మాణం రానున్న రోజుల్లో ఉద్యమ గమనంలో ఏ మలుపులకూ.. పిలుపులకూ చిహ్నాం..?

ఇఫ్టూ ప్రసాద్ పి.పి

కల్లోల కడలిలో విరిగిపడ్డ పెను కెరటం, క్షణాలలోనే తిరిగి ఎగిసిపడే రీతిలో నేడు రైతాంగ పోరు సాగుతోంది. అది వరసగా నేడు పలు విజయాల్ని స్వంతం చేసుకుంటూ పురోగమిస్తోన్నది. అది అట్టి విజయాల జాబితా లో నేడు మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకోగలిగింది. అదే రాజ్యం చేత ఢిల్లీ రైతు ధర్నాల చుట్టూ నేడు నిర్మాణమౌతోన్న తాజా కాంక్రీట్ బారికేడ్ల వ్యవస్థ!

ఇప్పటివరకూ రైతాంగ ఉద్యమ సంస్థలతో రాజ్యం ఓ బృహత్తర నాటకం ఆడుతూ వచ్చింది. అందులోని వివిధ అంకాలు గతించాయి. మరో కొత్త అంకంలోకి యీ నాటకం చేరుతోంది. అదెలాగో అంశాల వారీగా టూకీగా చూద్దాం.

1 "మీరైతు సంఘాలు చలో ఢిల్లీ పిలుపు ఇస్తే ఇవ్వొచ్చు. కానీ పంజాబ్ నుండి ఢిల్లీకి వచ్చే దారుల్లో అడుగడుగునా మా రాజ్యం విధించే ఆటంకాల్ని కాదని మీరు రైతాంగాన్ని ఢిల్లీకి ఎలా రప్పించ గలరు?"

(ఇది రైతు సంఘాలకు రాజ్యం పెట్టిన పరీక్ష! అలాంటి పరీక్షలో ఉత్తీర్ణత ని సాధించి రైతాంగం ఎట్టకేలకు ఢిల్లీకి బోర్డర్లకి చేరింది)

2 "మా రాజ్యానికి ప్రాణ సమానమైన సరుకుల రవాణా కి ప్రాణాధారమైన జాతీయ రహదారుల వద్దకి చేరి నిలిచిన మీ రైతాంగాన్ని సింఘు, టిక్రీ బోర్డర్ల నుండి ఖాళీ చేయించి, ఢిల్లీ సరిహద్దుకి బయటనున్న బూహారీ గ్రౌండ్ కి తరలించండి"

(బుహారీ గ్రౌండ్ వసతిని రైతు ప్రదర్శకులకి ఉదార బుద్ధితో కల్పించే రాజ్యఉదార ముసుగు సైతం ఊడిపోయింది)

3 "గడ్డకట్టే చలిలో రైతులతో మీ రైతు సంఘాలు అలా ధర్నా చేయించితే, అసలు సమస్య ఎలా కొలిక్కి వస్తుంది? మీకు మా ప్రభుత్వం ఉదార రాజనీతి తో పలికే ఆహ్వానం స్వీకరించి, మాతో చర్చలకు రండి"

(రైతునేతలది మొండివైఖరిగా నిరూపించే ఈ రాజకీయ రాజ్య లక్ష్యం కూడా విఫలమైనది)

4 "మా ప్రభుత్వ దౌత్యం ద్వారా పరిష్కారం సాధ్యం కాదనే భావం ఒకవేళ మీ రైతాంగ ఉద్యమ సంస్థలలో ఏర్పడితే, మనందరికీ ఎంతో శిరోధార్యమైన సుప్రీంకోర్టు ద్వారా మధవర్తిత్వ పరిష్కారం కై ముందుకు రండి. అంతే తప్ప, రోడ్ల దిగ్బంధనాన్ని నిరవధికంగా కొనసాగించడం మనకెవరికీ విజ్ఞత కాదు."

(ఈ సరికొత్త రాజ్య నాటక ప్రక్రియ కూడా విఫలమైనది)

5 "పోనీ మీకు సుప్రీంకోర్టు చేపట్టే మధ్యవర్తిత్వ ప్రక్రియ కూడా ఇష్టం లేకపోతే, దేశ విశాల ప్రయోజనాల కోసం మా ప్రభుత్వమే ఒక వెనకడుగు వేస్తోంది. ఆ మూడు చట్టాల్ని ఏడాదిన్నర సస్పెండ్ చేస్తుంది. ఇకనైనా రైతుల్ని రోడ్లపై నుండి తొలగించండి"

(రైతాంగ లౌక్యం ఎదుట ఈ సరికొత్త రాజ్య దౌత్యం కూడా బెడిసి కొట్టింది)

6"గణతంత్ర దినోత్సవ ప్రతిష్ఠని కాపాడే దేశభక్తియుత స్ఫూర్తికి ప్రభుత్వం కట్టుబడి, మీరు కోరిన రిపబ్లిక్ డే ట్రాక్టర్ పెరేడ్ కి అనుమతివ్వకూడదని ఇంత వరకు అనుకున్నాం. కానీ రైతాంగం పట్ల సానుభూతితో ఉదారంగా అనుమతిస్తున్నాం"

(ఈసందర్భంగా రాజ్యం పన్నిన భారీ స్టేజి కూప్ (కుట్ర) ని సైతం రైతాంగం అధిగమించింది)

పైన పేర్కొన్న రాజ్య నాటకంలో ఆరు అంకాలు పూర్తయ్యాయి. అవి అన్నీ ప్రధానంగా కపటోపాయాలు, మాయోపాయలతో కూడినవే. అవి ప్రేక్షకులైన 130 కోట్లమంది దేశప్రజలతో రక్తి కట్టించలేక పోయాయి. తాను రైతులకు వ్యతిరేకంగా చేపట్టే తదుపరి స్టేజి కూప్స్ కూడా ఫలించక పోవచ్చనే అంచనాకు రాజ్యం వచ్చింది. ఫలితమే నేడు రాజ్యం నేరుగా తన నిజరూపం తో దేశ ప్రజల ఎదుటకు రాక తప్పడం లేదు. అదే ఢిల్లీ లో నేడు రాజ్యం చేపట్టిన కాంక్రీట్ బారికేడ్ల నిర్మాణం.

దొంగే దొంగా, దొంగా అని అరిచినట్లు, దేశప్రజల్ని పాలించే రాజ్యమే స్వయంగా కొన్ని నేరాల్ని చేసి, వాటిని తాను అణిచివేయ జూసే కొన్ని ప్రజా సమూహాలకు అంటగట్టి, అణిచివేతకు దిగుతుంది. అట్టి కుట్రల్ని "స్టేజి కూప్స్" అంటారు. జనవరి 26 రైతుల రిపబ్లిక్ ట్రాక్టర్ పెరేడ్ సందర్భంగా ఢిల్లీ ఎర్రకోట పై ఖలిస్తాన్ జండాను రైతులే ఎగరవేసినట్లు మోడీ ప్రభుత్వం ఒక కుట్రని పన్నింది. చరిత్రలో అదో పెద్ద స్టేజి కూప్!

(నిజానికి %ఊశీబజూ% లో "ప్" సైలెంట్. పాఠకుల సౌలభ్యం కై "కూప్" అని సంబోధిస్తున్నా)

పై కాంక్రీట్ బారికేడ్ల నిర్మాణం రేపటి రాజ్య రక్తసిక్త అంకానికి తెర లేపుతుందా? ఈ ఏడవ అంకం ముమ్ముందు ఏ పెను ప్రమాద సంకేతం? అది ప్రేక్షక లోకమైన దేశ ప్రజల్ని ఎలా ప్రభావితం చేస్తుంది? అది ముమ్ముందు రైతాంగానికి ఏ అంతిమ ఫలితాల్ని ఇస్తుంది? వాటి అన్నింటిపై ఈ వ్యాసంలో మాట్లాడటం లేదు. అవి మరో సందర్భంలో మాట్లాడుకోవచ్చు. ఇక్కడ మాట్లాడేది ఒక్కటే. రాజ్యానికి 1-కౌటిల్యం 2-క్రౌర్యం అనే రెండు మొఖాలు ఉంటాయి. తాజా ఢిల్లీ రైతాంగ ఉద్యమం పట్ల మోడీ ప్రభుత్వం ఒకవేళ ఇంత వరకూ ద్విముఖ ఎత్తుగడలు వేస్తున్నప్పటికీ, ప్రధానంగా తన కౌటిల్యపు మొఖంతోనే దౌత్యం చేస్తూ వచ్చింది. తద్వారా అది తన దీర్ఘకాలిక రాజకీయ వ్యూహానికి అనుకూలంగా దేశప్రజల్ని మలుచుకునే ప్రయత్నం చేస్తూ వచ్చింది. ఐతేరైతాంగ చైతన్యం ఎదుట దానికి నేడు పొలిటికల్ మార్కెట్లో గిరాకీ పడిపోయింది. అందుకే తాను అపురూపంగా స్వయంగా నిర్మించి, నిర్వహించే రహదారులపై అదితానే ఇనుప మేకులు పాతి, కాంక్రీట్ బారికేడ్ల నిర్మాణానికి బరితెగించింది. అంటే, అది తన కౌటిల్యాన్ని వదిలేసి, క్రౌర్యాన్ని మాత్రమే ప్రదర్శించే దశకు చేరింది. ఇది నిజానికి తాజారైతాంగ ఉద్యమ గమనంలో ఒక కీలక మలుపు. ఇది రైతాంగం సాధించిన తాజా రాజకీయ విజయం కూడా!

రాజ్య కౌటిల్య ఎత్తుగడల్ని అధిగమించడంలో ఈ ఘన రాజకీయ విజయాన్ని నేడు రైతాంగం సాధించింది. ఈ విజయ స్ఫూర్తి తో రైతాంగ ఉద్యమ సంస్థలు ముమ్ముందు రాజ్య క్రౌర్యపు ఎత్తుగడల్ని కూడా తిప్పికొట్టి విజయం సాధిస్తుందని ఆశిద్దాం.

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన సీఐ కనకారావు



**నందిగామ, ఫిబ్రవరి 4 ప్రజాపాలన :** పంచాయతీ ఎలక్షన్ సందర్భంగా కృష్ణా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పో లీస్ శ్రీ రవీంద్రనాథ్ బాబు, ఆదేశాల మేరకు, కృష్ణా జిల్లా అడిషనల్ ఎస్. పి శ్రీమతి మల్లికా గార్గ్, సూచ నల మేరకు, నందిగామ డీఎస్పీ శ్రీ జి. నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలోనందిగామ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. కనకరావు మరియు ఎస్.ఐ శ్రీ తాతాచార్యులు మ రియు సిబ్బందితో కలిసి నందిగామ మండలంలో ఎ లక్షన్ జరుగుతున్న సందర్భంగా ప్రజలకు అమూల్యమైన ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిం చారు పోలింగ్ రోజు పాటించవలసిన నిబంధనలపై ప్రజలకు అవగాహన ఎవరైనా సరే ప్రజల శాంతి భద్ర తల విఘాతం కలిగించినచో తీసుకోను చట్టపరమైన చర్యలపై అవగాహనా కల్పిస్తూ నందిగామ పోలీసు వారు పెద్దవరం, లింగాలపాడు, చెరువుకొమ్ము పా లెం గ్రామములో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఎలక్షన్ లపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.

## టిడిపి నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



**కారంపూడి, ప్రజాపాలన :** మండలంలో నీ ఒప్పిచర్ల గ్రామ వడ్డెర కాలనీకి సంబంధించిన 20 కుటుంబాల వారు టిడిపి పార్టీని వీడి వైఎస్సార్ సీపీ లో చేరిక పంగులూరి చిన్న వెంకటనరసయ్య మాజీ ఎంపీపీ, ఓగూరి రామయ్యా మాజీ ఎంపీటీసీ, పంగులూరి నీల అంజయ్య మాజీ నీటి సంఘ అధ్యక్షులు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి వారి ఆధ్వర్యంలో చేరారు వారందరికీ పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెలి రామకృష్ణారెడ్డి మరియు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఒప్పిచర్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో రామకృష్ణ సేవలు మరిచిపోలేదు:సీఎల్పీ నేత భట్టి



బోనకల్: మండల కేంద్రంలోని సీతానగరం గ్రామ సర్పంచ్ మాలెంపాటి వాణి భర్త రామకృష్ణ ఇటీవల అనారోగ్య కారణాల వల్ల చనిపోవడంతో గురువారం రామకృష్ణ విగ్రహాన్ని గ్రామ సెంటర్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మాలెంపాటి రామకృష్ణ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి సర్పంచ్ గెలిపించుకోవడం లో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. మండలంలోని స్వచ్ఛమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో అతను ఒకడని, ముక్కుసూటిగా ఉన్నది ఉన్నట్టుగా చెబుతూ ఎవరికీ అన్యాయం చేయని స్వభావం కలవాడు అని అన్నారు. సర్పంచ్ వాణి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శులు పైడిపల్లి కిషోర్ కుమార్, బంధం నాగేశ్వరరావు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు గోవిందపురం సర్పంచ్ ఉమ్మినేని బాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇమామ్ వలీ, ఉప సర్పంచ్ మేకల శరత్, నల్లమోతు సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ ప్రేమ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ భూక్య భద్రు నాయక్, ఉమ్మినేని రమేష్, చింతేటి సురేష్, బండి పవన్, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ణ అమర సైదారావు ఆధ్వర్యంలో బీజేపీలో బారి చేరికలు



**నరసరావుపేట, ప్రజాపాలన :** నరసరావుపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు ఆధ్వర్యంలో గురజాల నియోజక వర్గానికి సంబంధించి న దాచేపల్లి మాజీ ఎంపీపీ అంబటి నవకుమార్ తో పాటు వారి అనుచరులు 40 కార్లతో దాచేపల్లి నుండి ర్యాలీగా విజయవాడలోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయానికి తరలి వచ్చి క్రియాశీలక నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు సమక్షంలో పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ అంబటి నవకుమార్ అధికార పార్టీ అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరడం శుభపరిణామం అని అన్నారు. పల్నాడు ప్రాంతంలో ని అధికార పార్టీ నాయకుల అరాచకాలను, ఆగడాలను, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేదని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో అధికార యంత్రాంగం మొత్తం వైసిపి నేతల కనుసన్నల్లోనే నడుస్తుందని విమర్శించారు. అంబటి చలపతిరావు,గరికపాటి మల్లిఖార్జునరావు, కల్యారి నాగరాజు, కొండలరావు, కోటేశ్వరరావు, లింగయ్య ,ఐ కొండలరావు ,ఎస్సీ , బీసీ సామాజిక వర్గాల నుంచి ముఖ్య నాయకులు పార్టీలోకి చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం , అధికార ప్రతినిధి లంకా దినకర్ ,కార్యాలయ కార్యదర్శి పావులూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నకరికల్లులో నామినేషన్ ప్రక్రియ పూర్తి



**నకరికల్లు, ప్రజాపాలన :** నకరికల్లు మండలం లో నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడం వలన తెలుగు దేశం వైఎస్సార్ జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో నామినేషన్ చేయడం జరిగింది ఏ పార్టీకి ఆ పార్టీ మాదే గెలుపు అంటూ ధీమాతో ఉన్నారు నామినేషన్ కేంద్రాల వద్ద ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసులు పూర్తి బందోబస్తు నిర్వహించారు నామినేషన్ దరఖాస్తు తో పాటు ఇద్దరికి పర్మిషన్ ఇవ్వడం జరిగిందని నకరికల్లు ఎస్ ఐ పి ఉదయ బాబు అన్నారు ఎవరైనా ఎక్కడైనా గొడవలు పాలుపడితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుం టామని ఆయన తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ప్రయాణంతో వెంకన్న దర్శనం



**విజయవాడ, ప్రజాపాలన:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో తిరుమల వెళ్ళి దైవ దర్శనం చేసుకునే ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రతి రోజు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి బస్సులలో 1000 దైవ దర్శనం టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి బస్సులలో తిరుమలకు విచ్చేయు ప్రయాణికులకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ అమూల్యమైన అవకాశం కల్పించినారు. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి బస్సులలో తిరుపతి వెళ్ళు ప్రయాణికులు ఛార్జీతో పాటు 300 రూపాయలు అదనంగా చెల్లించి బస్సులోనే శీఘ్ర దర్శనం టికెట్ పొందవచ్చును. ప్రతి రోజు ఉదయం 11. 00 గంటల కు, సాయంత్రం 4.00 గంటలకు ఈ శీఘ్ర దర్శనం ఏర్పాటు కలదు. తిరు మల బస్సు స్టేషన్ చేరుకున్న తర్వా త శీఘ్ర దర్శనం చేసుకొనుటకు ప్రయాణికులకు ఆర్టీసీ సూపర్ వైజర్లు సహాయం చేసెదరు. కావున తిరుపతి వెళ్ళు ప్రయాణికులు ముందుగా, బస్సులలో శీఘ్ర దర్శనం టికెట్ పొందే అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరడమైనది. ఏపిఎస్ఆర్టీసీ ప్రతి రోజు తిరుపతికి 650 బస్సులు నడుపుతున్నది. ప్రతి డిపో నుండి తిరుపతికి బస్సు సౌకర్యం కలదు. బెంగుళూరు, చెన్నై, కంచి, వెల్లూరు, పాండిచ్చేరి, హైద రాబాద్ మొదలైన నగరాల నుండి దైవ దర్శనం కొరకు వచ్చు ప్రయాణి కులకు ఇది చాలా మంచి సౌకర్యం. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు ఈ సదవకాశం కల్పించిన తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డికి, ఈ.ఓ. కే.ఎస్. జవహా ర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 5 ఫిబ్రవరి 2021

# నాలుగు స్తంభాలు నిలిస్తేనే ప్రజాస్వామ్యం పదిలం

ప్రధానమంత్రి మోదీ ఎప్పుడూ 'జనతా జనార్దన్' అంటారు, అంటే ప్రజలే దేవుడు అని అర్థం. ప్రజాస్వామ్యం అనేది ప్రజల చుట్టూ కేంద్రీకృతమై ఉంటుంది. సంక్షేమం, అభివృద్ధి ఫలాల పంపిణీ మారు మూల ప్రాంతాల ప్రజల్లో చివరి వ్యక్తి వరకూ అందాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాలు విధులను నిష్పాక్షికంగా నిర్వర్తించడానికి, రాజ్యాంగంలో పొందుపరచిన ప్రకరణలకు లోబడి పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి రాజ్యాంగం సహేతుకమైన చెక్స్ అండ్ బ్యాలెన్స్‌లతో మార్గదర్శకం చేస్తుంది. ప్రభుత్వాలు రాజ్యాంగ నిబంధనల స్ఫూర్తితో చట్టాలను, విధానాలను అమలు చేస్తాయి. ముఖ్యంగా, ఆ చట్టాలూ విధానాలూ భారతదేశ భూభాగంలో నివసించే ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించకూడదు. భంగం కలిగిస్తే అలాంటి చట్టాలూ విధానాలూ చెల్లనేరవు. రాజ్యాంగ వ్యవస్థలో విధులను నిర్వర్తించే ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ప్రకరణలకు అనుగుణంగా తమ విధులను, బాధ్యతలను నిర్వర్తించాలి. ఆ పరిధిని మించి పనిచేయడానికి అనుమతి లేదు.

మన ప్రజాస్వామ్య వ్యవస్థలో, మూడు స్తంభాలనదగిన వ్యవస్థలు రాజ్యాంగం ద్వారా తగినంత చెక్స్ అండ్ బ్యాలెన్స్‌లతో పాలనా యంత్రాంగాలను కాపాడతాయని భావించారు. వీటిలో మొదటి స్తంభం- పార్లమెంటు, శాసనసభలు. వీటి ద్వారా చట్టాలను రూపొందించి పాలన విధానాలకు రూపం ఇస్తారు. రెండవ స్తంభం- విధానాలను అమలు చేయడానికి అవసరమైన కార్యనిర్వాహక వ్యవస్థ. దీని పని పార్లమెంటు, శాసనసభ చేసిన చట్టాలను అమలు చేయడం. దీనినే ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ అంటారు. మూడవ స్తంభం- న్యాయవ్యవస్థ. ప్రభుత్వాల చట్టాలు, నిర్ణయాలు, వాటి అమలు రాజ్యాంగ నిబంధనల పరిధిలో ఉన్నాయో లేదో, రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలకు లోబడి ఉన్నాయో లేదో సమీక్షించటానికి ఏర్పాటు చేసిన వ్యవస్థ న్యాయవ్యవస్థ/జ్యుడిషియరీ.

పార్లమెంట్, శాసనసభ చేసిన చట్టాలలోనూ, కార్యనిర్వాహక విధానాల అమలులోను న్యాయవ్యవస్థ జోక్యం చేసుకున్న సంఘటనలను అనేకం మనం చూశాం. ముఖ్యంగా,

ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయవ్యవస్థ చాలా ముఖ్యమైన పాత్రను పోషించింది. రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకంగా విధ్వంసకర ప్రవర్తన కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరచూ సవాళ్లను ఎదుర్కొంది. ఉదాహరణకు, ఏపీసీఆర్?డీఏ చట్టం ద్వారా చెల్లుబాటు అయ్యే ఒప్పందంతో రాజధాని నిర్మాణానికి భూములను ఇచ్చిన రైతులను నమ్మకద్రోహంతో వంచించిన ఉదంతం. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తీర్పు వచ్చింది. ఇంకా ఇదే అంశంపై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏపీసీఆర్‌డీఏ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసి రైతుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించిందని భావించిన రాష్ట్ర హైకోర్టు సిఆర్‌డిఎ చట్టం రద్దును ఆపివేసింది.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వచ్చిన ప్రభుత్వం ఏపీసీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయడం ద్వారా రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమరావతిని నిర్వీర్యం చేయాలని భావించింది. రాజ్యాంగ విరుద్ధంగా రాజధానిని మూడుముక్కల ఆటగా మార్చి కొత్త చట్టాలను రూపొందించింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వంపై సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో భారత పౌరుడిగా నాతో సహా మరికొంతమంది అమరావతి రైతుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘనపై పిల్ దాఖలు చేశారు. ఇప్పటికే గౌరవనీయ హైకోర్టు రాజధాని నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ఖజానా ద్వారా వెచ్చించిన నిధులను వృథా చేయడంపై ఆక్షేపణ వ్యక్తపరుస్తూ, ఏపీసీఆర్‌డీఏని లెక్కలు అడుగుతూ, ఆ చట్టం రద్దుకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఇది కాక, ప్రస్తుత రాష్ట్ర ఎన్నికల కమిషనర్ హక్కులను ఉల్లంఘించేలా రాజ్యాంగంలోని ఆర్టికల్ 243కె కు విరుద్ధంగా ప్రభుత్వం ఏపీ పంచాయతీ రాజ్ చట్టం సవరణ చేసింది. దాన్ని తప్పుపడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టసవరణ రాజ్యాంగ విరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

అలాగే ప్రభుత్వ విధానాల అమలులో పౌరుల ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకోవడంలో కార్యనిర్వాహక వ్యవస్థ విఫలమైనప్పుడు కోర్టులలో ప్రతికూల తీర్పులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ పాఠశాలల్లో తెలుగు మీడియం స్థానంలో బలవంతపు ఇంగ్లీష్ మీడియంను రుద్దటం వంటి విషయాలలో కోర్టు ఆదేశాల ద్వారా ఇటువంటి విధానాల అమలును ఆపడం జరిగింది. ఏదైనా రాష్ట్రంలో రాజ్యాంగ ప్రతిష్ఠంభన ఉన్నప్పుడు ఎస్.ఆర్. బొమ్మాయి కేసులో సుప్రీంకోర్టు ల్యాండ్ మార్క్ తీర్పును నేటికీ అనుసరిస్తున్నాము. అలాగే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం, రైతు సంఘాల మధ్య కొనసాగుతున్న ప్రతిష్టంభనను పరిష్కరించడానికి మూడు వ్యవసాయ చట్టాలను 18 నెలలకు వాయిదా వేయాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించి, ఒక కమిటీని వేయడానికి ముందుకు వచ్చింది.

ఇటీవలి కాలంలో న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై ప్రభుత్వం బహిరంగ దాడి చేసిందనటంలో అతిశయోక్తి లేదు. వైయస్ జగన్, అతని పార్టీ ప్రతినిధులు సంపూర్ణ అధికారం ఇచ్చిన అహంకారంతో న్యాయవ్యవస్థకు వ్యతిరేకంగా విరుచుకుపడటంతో శాసన, న్యాయవ్యవస్థల మధ్య సత్సంబంధాలు దిగజారాయి. ఒకవైపు కేంద్రప్రభుత్వం న్యాయవ్యవస్థను గౌరవించి మూడు వ్యవసాయ చట్టాలపై కోర్టు ఆదేశాలను అనుసరిస్తే, వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం మాత్రం ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి రైతులకు వ్యతిరేకంగా సహజ న్యాయ సూత్రాలకు తిలోదకాలిచ్చింది.

రాజ్యాంగ వ్యవస్థలు పరస్పర సహకారంతో, ఏ ఆధిపత్య పోరూ లేకుండా పని చేయడం ద్వారా మన ప్రజాస్వామ్యంలోని మూడు స్తంభాలకు శోభ చేకూరుతుంది. చివరిది, నాల్గవ స్తంభం అయిన మీడియా ప్రజాస్వామ్య విలువలను చాటడంలో కీలక పాత్ర వహిస్తుంది. ఈ నాలుగు స్తంభాలు రాజ్యాంగబద్ధంగా, పరస్పరం చేదోడు వాదోడుగా ఉండాలి కాని, ఒకరి పరిధిని మరొకరు అతిక్రమించకూడదు.

## క్షమించు నేస్తమా!

నా దగ్గర కాసింత
చెమటా నెత్తురే ఉంది!
అమ్ముకోకపోతే పూట గడవదు
నాకు!
రేపటికి మళ్ళీ సత్తువ
కూడగట్టుకోవాలి!

మట్టిని నమ్ముకున్న
నీ కాలికి గాయం చేయడానికి
కూలికి కుదురుకుని
ముళ్ళు మొలిపిస్తున్నాను నేను!
మనసురాకున్నాజి
సిగ్గుతో చచ్చిపోతున్నా
నాకు మరో దారిలేదు!
క్షమించు నేస్తమా!

నీకు తెలియనిదేమున్నది...?
మా బతుకులు-
ఫ్లైయ్యోవరు బిడ్జికావల
సెలయేరుల్ని మరిపించేలా పారే
పట్టణ వ్యర్థ కాసారం
ఒడ్డున
పేర్లు తెలియని
రకరకాల పదార్థాలతో
కట్టుకున్న గూటిలో
మంచాన పడ్డ అమ్మ
రోజంతా దగ్గుతూనే ఉంటుంది!
చనుబాల కోసం
నా చిట్టి తల్లి
ఎండిన స్తనాలను
తడుముకొంటున్నది!!
ఏం చేయను నేను,
రేతిరికి కూలి పట్టికెళ్తేనే
మాకు తెల్లారేది!
నేస్తం! క్షమిస్తావు కదూ మమ్మల్ని!

మళ్ళీ జన్మంటూ ఉండదని
ఎవరో అంటే విన్నాను!
ఈ జన్మలోనే ఏదో దారి దొరకక
పోదు!
నే తిన్న నెత్తురు కూటికి
పరిహారం చెల్లించు కుంటాను
నేస్తం,
నన్ను క్షమిస్తావు కదూ!!

- శ్రీ కృష్ణ

# మనువాద భావజాల కారణంగానే డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు అవమానం జరుగుచున్నది : ఎఐడిఆర్ఎఫ్



డాక్టర్ ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, చెప్పుల దండతో అపవిత్రం చేసిన వ్యక్తిని ఆంధ్ర పోలీసులు అరెస్ట్ చేశారు. జనవరి 31న జరిగిన ఈ సంఘటనలో నింతుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహనికి పాదరక్షలతో చేసిన దండను వేశాడు. కలపాల శ్రీనివాసరావు బి.కామ్ చవి, కాపు కులానికి చెంన నిరుద్యోగ వ్యక్తి. అతను కృష్ణా జిల్లాకు చెందినవాడు. చింతలపూడి అమ్మాయిని వివాహం చేసుకుని అక్కడే నివసిస్తూ ఒక మాల సోదరుడు నిర్వహిస్తున్న ఫర్నిచర్ షాప్ లో గుమస్తాగా పని చేస్తున్నాడు. ఒక ఎగువ శూద్రుడు షెడ్యూల్డ్ కులాలకు చెందిన చింతలపూడిలోని ఉద్యోగస్తులను చూసి, వారి అభివృద్ధిని చూసి కుల వ్యవస్థకు మూలమైన మనుస్మృతి ప్రకారము, చిన్న కులాల వ్యక్తులు అభివృని చూసి తట్టుకోలేక ఎలాగైనా దీనికి మూలకారణమైన డాక్టర్ అంబేడ్కర్ ను, అవమానించాలని నిర్ణయంతో ఈ హీనమైన పని చేశాడు. వాస్తవంగా 2011 భారతదేశ చట్టపరమైన జనాభా లెక్కల ప్రకారం దేశంలోని మొత్తం ఉద్యోగాలలో షెడ్యూల్ కులాలు 4.5%, షెడ్యూల్డ్ తెగలు 2.5%, బీసీలు 6 % మాత్రమే ఉద్యోగాలు పొం ఉన్నారని గణాంకాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. దేశంలోని 85 శాతం మంది ప్రజలు కేవలం12% నుండి 15% మాత్రమే ఉద్యోగాలు పొంది ఉన్నారని గణంకాలు తెయజేస్తున్నప్పటికీ, బీసీ ఎస్సీ ఎస్టీలపై, ఎగువ శూద్ర మత బానిసలు కేవలం మతమౌఢ్యం వల్లనే, బహుజనులపై ద్వేషం పెంచుకున్నారని అర్థమవుతుం. సుప్రీంకోర్టు రిజర్వేషన్లు కేవలం 50% మించి ఉండకూడదని పరిమితం చేసినప్పటికీ, మొత్తం ఉద్యోగాలలో 15% మం ప్రజలు 60 నుండి 80 శాతం వరకు అనుభవిస్తున్నారు అన్న వాస్తవాలు భారత సమాజానికి అర్థం కాకుండా మాయ చేస్తున్నారు. ఒక ప్రక్క బోగస్ కుల సర్టిఫికెట్ లతో తెలుగు రాష్ట్రాల్లో 1,50,000 పోస్టులలో అర్హత లేని వారు ఉద్యోగాలు పొంది ఉన్నారు. మరొక పక్క ఉద్యోగాల అన్నీ కూడా బ్యాక్లాగ్ వేకెన్సీలో ఉంచి ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. మోదీ సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న వాగ్దానాన్ని గాకి వదిలేశాడు. ఈ దేశంలో ఎస్సీల ఉద్యోగాలు ఎస్సీలు, బీసీల ఉద్యోగాలు బీసీలు, ఎస్టీల ఉద్యోగాలు ఎస్టీలు మాత్రమే పొందుతారు కానీ, బహుజనులు ఇతర కులస్తుల ఉద్యోగాలు సంపాంచలేరు. కానీ కానీ బ్రాహ్మణీయ కులాల మాత్రం ఏ కులస్తులు అయినా ఉద్యోగాలైన సాంచగలరు. అందుచేతనే వారు సాంచిన ఉద్యోగాల శాతం 60% నుంచి 80% ఉం. ఈ కుట్ర ఎవ్వరికీ అర్థం కాకుండా ఉండడానికి కోసమే, మీ ఉద్యోగాలు ఎస్సీలు పొందుతున్నారు, ఎస్సీలు లబ్ధిదారులని, మొత్తం దోచుకుంటున్నారని విషప్రచారం బ్రాహ్మణీయ కులాలు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నాయి. రిజర్వేషన్లు ఒక ఊత కర్ర లాంటివన్నీ రిజర్వేషన్ మీద ఉద్యోగం సాంచిన ఎస్పీ నాయక్ గారు చెప్పడం వారి అవగాహన లేమికి ఒక ఒక తార్కాణం. రిజర్వేషన్లను ప్రాతినిధ్య చట్టంలో భాగంగా ప్రజాస్వామ్యంలో వచ్చినవి. జనాభా దామాషా ప్రకారం ఎవరు ఎంతో వారికి అంతా, అనే మూలసూత్రంపై ప్రాతినిధ్యం రాజ్యాంగం కల్పించిం. షెడ్యూల్డ్ కులాలకు చెంన నిరుద్యోగులు డిగ్రీలు, పీజీలు, బి.యిడీలు పీహెచ్ డీలు, పెద్ద పెద్ద చదువులు చవి, ఉద్యోగాలు రాక ఏజ్ బార్ అయిపోయి, వయోపరిమితి అధిగమించి, ఇటు ప్రైవేటు జాబులు రాక, అటు ప్రభుత్వ ఉద్యోగాలు లేక 60 సంవత్సరాలు దాటినా అనేకమంది ఒక్క షెడ్యూల్ కులాలల్లోనే పెద్ద సంఖ్యలో ఉన్నారన్న సంగతి గణాంకాలు తెలుపుతున్నాయి. కాపు కులానికి చెంన కలపాల శ్రీనివాసు బీకాం పూర్తి చేసాడో లేదో తెలియదు కానీ ఆ మాత్రం చదువుకే ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయన్న గ్యారెంటీ, ప్రస్తుత సమాజంలో లేనేలేదు. ఈ చర్యకు కారణమైన నింతులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పలు బహుజన, పౌర సమాజ సంస్థలు ధర్నాలు, నిరసనలు జరిగాయి. మంగళవారం, దర్యాప్తు తరువాత పోలీసులు ఆ స్థలంలో నివసిస్తున్న కలపాల శ్రీనివాస రావును అరెస్టు చేశారు. కలపాల శ్రీనివాస రావు ఈ నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు ఒక ప్రెస్ మీట్ లో తెలిపారు. నింతులను పట్టుకోవటానికి విగ్రహం ఉన్న ప్రాంతం యొక్క సిసిటివి ఫుటేజీతో పాటు, వారు క్లూస్ బృందం మరియు డాగ్ స్క్వాడ్ను ఉపయోగించారని వారు చెప్పారు. తన కులం రిజర్వేషన్ల నుండి మినహాయించబడటానికి డాక్టర్ అంబేడ్కర్ కారణమని బావించిన నింతుడు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ పగ పెంచుకున్నారని పోలీసు సూపరింటెండెంట్ నారాయణన్ నాయక్ మరియు జంగారెడ్డిగుడెం డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ రవి కిరణ్ అన్నారు. నాయక్ మాట్లాడుతూ, "ఈ కేసుకు రాజకీయ కోణం లేదని నిందితుడు తన నమ్మకాల వల్ల తనంతట తానుగా ఇలా చేసాడని చెప్పడం కరెక్ట్ కాదు. నిఈ సంఘటన తరువాత, సెక్షన్ 153 ఎ కింద చింతలపుడి పోలీసులపై కేసు నమోదు చేయబడింది (మతం, జాతి, పుట్టిన ప్రదేశం, నివాసం, భాష మొదలైన వాటి ఆధారంగా వివిధ సమూహాల మధ్య శత్రుత్వాన్ని పెంపొంంచడం మరియు సామరస్యాన్ని కాపాడుకోవటానికి పక్షపాతపూరిత చర్యలు చేయడం. షెడ్యూల్డ్ కులాల ప్రకారం, షెడ్యూల్డ్ తెగల దురాగతాల నిరోధక చట్టం (ఎస్సీ ఎస్టీ చట్టం), షెడ్యూల్డ్ కులాల సభ్యులు లేదా షెడ్యూల్డ్ చేత గౌరవించబడే ఏదైనా వస్తువు లేదా వ్యక్తిత్వాలను 'అపవిత్రం చేయడం' లేదా 'దెబ్బతీయడం' లేదా 'నాశనం చేయడం' షెడ్యూల్డ్ తెగలు నేరం లేదా నేరానికి సమానం. భారత రాజ్యాంగానికి లోబడి పని చేయవలసిన అకారులు, ఉద్యోగస్తులు భారత రాజ్యాంగ నిర్మాతకు అవమానం జరిగినప్పుడు వాటిని ఖండించకపోవడం ఆ యొక్క చర్యలు తప్పుపట్టడం ఆ సామాజిక ఉద్యమంలో పాల్గొనలేకపోవడం అత్యంత తీవ్రమైన దుర్మార్గమైన, కృతజ్ఞతాభావం లేని చర్యగా పేర్కొనవచ్చు. ఎవరైతే ఈ సామాజిక ఉద్యమంలో పాల్గొనకుండా ఉన్నారో, వారే నిజమైన విశ్వాసఘాతకులు. ఇప్పుడు వీరి సంఖ్య చాలా అధికంగా ఉండటం చేత, మత విశ్వాసాలతో భ్రష్టు పట్టి పోవడం వలన పూలే అంబేడ్కర్ ఉద్యమానికి విఘాతం కలుగుతుంది. ఏ సమాజం నుంచి అయితే ఉద్యోగులు వచ్చారో ఆ సమాజం పట్ల ఏహ్య భావం, ద్వేషం ఉండే విధంగా ఉద్యోగస్తుల సామాజిక స్పృహ చాలా అధమ స్థాయిలో ఉండటం వల్లే ఈ విషమ పరిస్థితులు ప్రస్తుత సమాజంలో ఏర్పడినాయి.

**బేతాళ సుదర్శనం**
**ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం**
**స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్**

## పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఇంతియాజ్



**పామర్రు, ప్రజాపాలన:** నియోజకవర్గం పెదపారుపూడి మండలం,వెంట్రప్రగడ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ వెంట్రప్రగడ లోని జిల్లా ఉన్నత పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. పంచాయితీ నామినేషన్ ప్రక్రియను పరిశీలించి ఎన్నికల అధికారి డేవిడ్ రత్నరాజు కు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారుపూడి ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ ,తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో శీఘ్ర దర్శనం టిక్కెట్లు

- ఛార్జీపై అదనంగా రూ.300 చెల్లించి టిక్కెట్లు బస్సుల్లోనే పొందే వీలు..
- శ్రీవారి భక్తులకు అమూల్యమైన అవకాశం కల్పించిన తితిదే

**విజయవాడ, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో తిరుమల వెళ్ళి దైవ దర్శనం చేసుకునే ప్రయాణికుల సౌకర్యార్థం, ప్రతి రోజు ఆయా బస్సుల్లో 1000 దైవ దర్శనం టికెట్లు అందుబాటులోకి వచ్చాయని ఏపిఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్పీ ఠాకూర్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఏపిఎస్ ఆర్టీసీ బస్సుల్లో తిరుమల వెళ్లే ప్రయాణికులకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అమూల్యమైన ఈ అవకాశం కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో తిరుపతి వెళ్ళు ప్రయాణికులు ఛార్జీతో పాటు రూ.300 అదనంగా చెల్లించి బస్సులోనే శీఘ్ర దర్శనం టికెట్టును పొందవచ్చు. ప్రతి రోజు ఉదయం 11 గంటలకు, సాయంత్రం 4 గంటలకు ఈ శీఘ్ర దర్శనం ఏర్పాటు చేసింది. తిరుమల బస్‌స్టేషన్ చేరుకున్న అనంతరం శీఘ్ర దర్శనం చేసుకునేందుకు ప్రయాణికులకు ఆర్టీసీ సూపర్ వైజర్లు సహాయసహకారాలు అందిస్తారు. ఈ క్రమంలో తిరుపతి వెళ్లే ప్రయాణికులు ముందుగా ఆర్టీసీ బస్సుల్లో శీఘ్ర దర్శనం టికెట్టును పొంద అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. ప్రతి రోజు తిరుపతికి ఆర్టీసీ సంస్థ 650 బస్సులు నడుపుతుంది. ప్రతి డిపో నుండి తిరుపతికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. బెంగుళూరు, చెన్నై, కంచి, వెల్లూరు, పాండిచ్చేరి, హైదరాబాద్ మొదలైన నగరాల నుండి దైవ దర్శనం కోసం విచ్చేసే ప్రయాణికులకు ఇది చాలా మంచి సౌకర్యంగా ఉంటుంది. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఈ సదవకాశం కల్పించిన తితిదే.

## వంట గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెంపు..

**నేటి నుంచే అమలు.. రాయితీ సిలిండర్‌పై రూ.25 పెంపు**

**వాణిజ్య సిలిండర్‌పై రూ.184**

**విజయవాడ, ప్రజాపాలన:** ఢిల్లీలో 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.719 హైదరాబాద్‌లో నిన్నటివరకు ధర రూ.746.50.. ఇప్పుడు రూ.771.50 రాయితీ వంట గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేశాయి. నేటి నుంచే కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. రాయితీ సిలిండర్‌పై రూ.25, వాణిజ్య సిలిండర్‌పై రూ.184 పెంచారు. నిన్నటి వరకు ఢిల్లీలో 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.664 ఉండగా.. ఇప్పుడు రూ.719కి చేరింది. హైదరాబాద్‌లో ఇప్పటివరకు ఈ ధర రూ. 746.50గా ఉన్న ఆ సిలిండర్ ధర రూ.771.50కు చేరింది. కోల్‌కతాలో రూ.745.50, ముంబైలో రూ.719, చెన్నైలో రూ.735కగా ఉంది. అలాగే, లక్నోలో రూ.757, నోయిడాలో రూ.717, కోల్‌కతాలో రూ.745.50, ముంబైలో రూ.719కి ఎగబాకింది. ఈ ఏడాదిలో సిలిండర్ ధరలు పెరగడం ఇదే తొలిసారి.

## డ్రైవర్లు రోడ్డు భద్రతా జాగ్రత్తలు పాటించాలి

**నందిగామ బ్రేక్ ఇన్ స్పెక్టర్ సుబ్బారావు**




**కంచికచర్ల, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన) :** అన్నపూర్ణ హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ నందు గురువారం నిర్వ హించిన 32వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవా లలో పాల్గొన్న నందిగామ మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ టి.వి.సుబ్బారావు శ్రీ అన్నపూర్ణ హెవీ మోటార్ డ్రైవింగ్ పాఠశాలలో నూతనంగా శిక్షణ పొందుతు న్న డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు ఆయన మాట్లాడుతూ దూరప్రాంతాలకు వెళ్లు డ్రైవర్లు క్రమశి క్షణతో ఉండాలన్నారు. తాము చేసిన తప్పులకు ఇ తరులు శిక్షలు అనుభవించడం హేయమైనదిగా అ భివర్ణంచారు. లారీ మరియు ట్రక్ డ్రైవర్లకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉందన్నారు. అయితే వ్య సనాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నాలజీ పెరుగు తున్న ఈ రోజుల్లో కూడా రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు రోడ్డున పడుతుండడం బాదాకర మన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హె ల్మెట్ దరించాలన్నారు. కారులో ప్రయాణించు వారు సీటు బెల్టును విధిగా ఉపయోగించాలని కోరారు. ప్రసార మాద్యమాలలో రోడ్డు భద్రత గురించి విరివిగా ప్రచారం జరుగుతున్నాగాని యువత అవి పాటిం చ దంలేదన్నారు. ప్రతీ ఒక్కరు విధిగా రోడ్డు భద్రతా ని యమాలు పాటించి తన కుటుంబానికి అండగా నిల వాలని కోరారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన ప లువురు అభ్యర్థులకు లైసెన్స్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ ఆయే షా ఉస్మాని, మరియు శ్రీ అన్నపూర్ణ హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యం బి.నారాయణ, జి.గో పిచంద్, టి.చిరంజీవి, ఐ.గోపి మరియు అద్యాపకులు సిహెచ్. రామారావు, ఎం.రాము, ప్రేమ్ కుమార్ ట్రైనీ డ్రైవర్లు పాల్గొన్నారు.





# ప్రతి జిల్లాలోనూ స్పెషల్ కోర్టుల ఏర్పాటు

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయానికి
- 8 ఏళ్ల తరవాత స్టేట్ లెవెల్ హైపవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం : మంత్రి విశ్వరూప్
- ఎస్సీ, ఎస్టీల పట్ల సీఎం జగన్ చిత్తశుద్ధికి ఈ సమావేశం నిదర్శనం
- కలెక్టర్లు, ఎస్పీలు వారానికి ఒకసారి ఎస్సీ, ఎస్టీ వాడల్లో పర్యటించాలన్న సీఎం జగన్
- తమ ప్రభుత్వ హయాంలో అట్రాసిటీ కేసుల దర్యాప్తులో పెరిగిన పురోగతి : హెూం మంత్రి సుచరిత
- అత్యాచార బాధితులకు ఉద్యోగాల కల్పన : మంత్రి ఆదిమూలపు సురేష్

**అమరావతి, ప్రజా పాలన:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు సత్వర న్యాయానికి ప్రతి జిల్లాలోనూ స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రులు పినిపే విశ్వరూప్, మేకతోటి సుచరిత, ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో ఆత్మస్థైర్యం కలిగించే విధంగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలో వారానికి ఒకసారి ఎస్సీ, ఎస్టీ వాడల్లో పర్యటించాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. తలెత్తుకునే జీవించేలా ఎస్సీ, ఎస్టీలకు హక్కులు కృలించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ లేనివిధంగా తమ ప్రభుత్వం హయాంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసుల దర్యాప్తులో మంచి పురోగతి సాధించామన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఏపీ స్టేట్ లెవెల్ హైపవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశ వివరాలను సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు వెల్లడించారు.

ముందుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ, సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏపీ స్టేట్ లెవెల్ హైపవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం సుదీర్ఘంగా రెండున్నర గంటల పాటు జరిగిందన్నారు. 2013 తరవాత స్టేట్ లెవెల్ హైపవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం ఎప్పుడూ జరగలేదన్నారు. ఈ సమావేశ నిర్వహణ ఎస్సీ, ఎస్టీల పట్ల సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదై పెండింగ్ లో ఉన్న కేసులపై సీఎం జగన్ సమీక్షించారన్నారు. కరోనా కారణంగా గతేడాది మార్చిలో జరగాల్సిన సమావేశం ఇపుడు నిర్వహించామన్నారు. జిల్లాలో ఇకపై ప్రతి 3 నెలలకోసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాలు, 6 నెలకొకసారి రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించాలని సీఎం జగన్ స్పష్టం చేశారన్నారు. అట్రాసిటీ చట్టం కింద రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న కేసులను గుర్తించి, బాధితులకు తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. ఆయా ఘటనలో బాధితులకు అందించాల్సిన భూములు, ఉద్యోగం, ఆర్థిక సాయం పంపిణీ కూడా సత్వరం చేపట్టాలన్నారు. భూములు లేనిచోట్ల కొనుగోలు చేసి, బాధితులకు అందించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు సత్వర న్యాయానికి ప్రతి జిల్లాలోనూ స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వారంలో ఒకసారి ఎస్సీ, ఎస్టీ వాడల్లో పర్యటించాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. ప్రతి జిల్లాల్లోనూ జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాలు సక్రమంగా నిర్వహించే బాధ్యతలను తనకు, హెూం మంత్రి మేకతోటి సుచరితకు, విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కు సీఎం జగన్మోహన్ రెడ్డి అప్పగించారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలకు అడ్డుకట్టవేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. నిందితుల్లో పోలీసులున్నా జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నామన్నారు. బాధితులకు ప్రభుత్వం నుంచి అందించే ఆర్థిక సాయంతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కూడా సాయమందించామన్నారు. గతేడాది డిసెంబర్ 2వ తేదీన తూర్పుగోదావరిలో జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. ఆ సమావేశంలో 34 మంది బాధితులకు ఉద్యోగాలు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇదే మాదిరిగా మిగిలిన జిల్లాల్లోనూ బాధితులకు ఉద్యోగాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. హత్యకు గురైన 22 ఏళ్ల ఎం.స్నేహలత కుటుంబాన్ని తమ ప్రభుత్వం ఆదుకుందన్నారు. రూ.4.12 లక్షల ఆర్థిక సాయం, 5 ఎకరాల భూమి, బాధిత కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందజేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నిందితులకు శిక్ష పడేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డీజీపీ గౌతమ్ సవాంగ్ ను సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు.

50 రోజుల్లోనే దర్యాప్తు పూర్తి... : హెూం మంత్రి సుచరిత

గతంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసుల దర్యాప్తులు నత్తనడకగా సాగేవని రాష్ట్ర హెూంశాఖ మంత్రి మేకతోటి సుచరిత తెలిపారు. తమ ప్రభుత్వం హయాంలో 60 రోజుల్లోనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం కంటే సగటున 50 రోజుల్లోనే కేసుల దర్యాప్తు పూర్తి చేస్తున్నామన్నారు. బాపట్ల, కాశీబుగ్గ...తదితర కేసుల్లో పోలీసులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టారని మంత్రి తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్సీల అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల్లో పోలీసులున్నా ఉపేక్షించలేదన్నారు. గతంలో నమోదైన కేసుల్లో 3.6 శాతం మేర దర్యాప్తులు పూర్తయ్యేవన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 7.1 శాతానికి పెరిగిందన్నారు. దర్యాప్తు ముగింపు శాతం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసుల్లో త్వరితగతిన పరిష్కారానికి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాలని సీఎం జగన్ సూచించారన్నారు. 'ఎస్సీ, ఎస్టీ వర్గాలు, మహిళల పట్ల సత్ప్రవర్తన' పోలీస్ శాఖ రూపొందించిన బుక్ లెట్‌ను ప్రతి కానిస్టేబుల్ కు అందిస్తున్నామన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న దిశ ఫోరెన్సిక్ ల్యాబ్ లను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం ఆదేశించారన్నారు. ఆ ల్యాబ్ ల్లో అవసరమైన మరో 66 పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి వెల్లడించారు. వచ్చే సమావేశంలో ఈ ఆరు నెలల కాలంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలులో తీసుకున్న పురోగతిపై చర్చిస్తామని మంత్రి మేకతోటి సుచరిత తెలిపారు.

అత్యాచార బాధితులకు ప్రభుత్వ ఉద్యోగం... : మంత్రి ఆదిమూలపు సురేష్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై విద్యార్థుల్లో అవగాహన పెంచడానికి విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. హత్యతో పాటు మానభంగానికి గురైన ఎస్సీ, ఎస్టీ బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని సీఎం ఆదేశించారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మానవ హక్కుల సంఘ సభ్యులు, అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్యం శ్రీరామ్ కొనియాడారన్నారు. ఏపీ ఇతర రాష్ట్రాలకు ప్రశంసించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారన్నారు. బాధితులకు ప్రభుత్వం అందించే సాయంతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కూడా అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలా సాయం అందించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీల పట్ల సీఎం జగన్మోహన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి ఈ ఆర్థిక సాయం నిదర్శమని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే మేరుగ నాగార్జున మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి తనతో పాటు జస్టిస్ పున్నయ్య కమిషన్ ఇచ్చిన నివేదికలను గత ప్రభుత్వాలు బుట్టదాఖలు చేశాయన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ తీసుకుంటున్న చర్యలు ఎస్సీ, ఎస్టీల్లో భరోసా కల్పిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వెహికల్ డిపో ఉద్యోగుల తొలగింపు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆశ్రయించిన బాధితులు




**విజయవాడ, ఫిబ్రవరి 4 (ప్రజా పాలన) :** మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపో ఇంచార్జి 20 మంది ఎస్సీ ఎస్టీ డ్రైవర్లు క్లీనర్లు లను వేధిస్తూ అక్రమంగా తొలగించి కారణగ బాధితులు ఈరోజు కృష్ణా జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ సెక్రటరీ మద్దూరి శ్రీనివాస రావునీ కలిసి వారి సమస్యలను వివరించారు వెంటనే స్పందించి ఈ విషయాన్ని కృష్ణాజిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ కమిషన్( ఓఎస్‌డీ) సెక్రటరీ ఆర్.సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి హెచ్ ఆర్ సి సి ఐ చెప్పిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ దృష్టికి నోటీసు ద్వారా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. న్యాయం చేసే విధంగా చూస్తానని మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు మాట్లాడుతూ గత పది పన్నెండు సంవత్సరాలుగా రాత్రనకా పగలనకా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 64 డివిజన్ లో ఊడ్చిన చెత్త చెదారాన్ని వాహనాల ద్వారా తొలగిస్తూ నీతి నిజాయితీగా పనిచేస్తున్నమూ ఎస్సీ ఎస్టీల మైన మమ్మలను సంవత్సరం కిందట మా ఇంచార్జి చిన్న చిన్న కారణాల మాపై చూపుతో మమ్మలను తొలగించారు. అప్పటి నుండి ఎన్నోసార్లు కార్పొరేషన్ పై అధికారుల చుట్టూ తిరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని. అందుచేత ఈరోజు మా సమస్యలను మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ద్వారా న్యాయం జరుగుతుందని మేమూ ఆశ్రయించటం జరిగింది.

మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కృష్ణా జిల్లా సెక్రటరీ మద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేషన్ వెహికల్ డిపో లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులను ఇంచార్జ్ తొలగించడం అన్యాయమని ఈ విషయంపై మున్సిపల్ కార్పొరేషన్ పై అధికారులు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గం బాధితులు న్యాయం జరిగే విధంగా చూడాలన్న ఉద్దేశంతో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సమస్యలు మా సంస్థ ద్వారా ఎస్సీ ఎస్టీ కమిషన్ కలిసి వాళ్ళ కి జరిగిన అన్యాయంపై అర్జీ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది కమిషన్ ఓ ఎస్ డి వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని బాధ్యతలను తొలగించిన అధికారులు పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని మానవ హక్కుల పరిరక్షణ సంస్థకీ హామీ ఇచ్చారు.

## ఎస్ఐ కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు






**బాపట్ల ప్రజాపాలన :**గ్రామ పంచా యతీల్లో ఎన్నికల నామినేషన్ ఉప సంహరణ కేంద్రాల వద్ద బాపట్ల మండలంలోని జమ్ములపాలెం, మర్రిపూడి, తదితర గ్రామాల్లో పూర్తి బందోబస్తులో రూరల్ యస్.ఐ కిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ సర్పంచ్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తున్న " జోగి రమేష్

**పెడన ,ప్రజాపాలన :** పట్టణంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని 88 పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులతో సమీక్ష సమావేశం నిర్వహించి. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయవలసిందిగా అభ్యర్థులకు నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన శాసనసభ్యులు జోగి రమేష్..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచ్ అభ్యర్థులు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా మారుతున్న ఎన్నికలు

విజయవాడ,ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :ఏపీలో పదమూడు జిల్లాలు ఉన్నాయి. కానీ ఎన్నికలు అన్న మాట వినిపిస్తే చాలు అందరి చూపు ఒక్కసారిగా ఉత్తరాంధ్ర జిల్లాల మీదనే పడుతోంది. ఇక్కడ తీర్పుతోనే ఏపీ రాజకీయాలు 2019 తారు మారు అయ్యాయి. టీడీపీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆ ఎన్నికల్లో జనాలు రివర్స్ గేర్ లో సైకిల్ కి బ్రేకులేశారు. దాంతో ఓడినా కూడా 23 సీట్లతో దారుణమైన అవమానాన్ని టీడీపీ మూటకట్టుకోవాల్సివచ్చింది. మరి ఇపుడు దాదాపుగా రెండేళ్లకు దగ్గర కావస్తోంది. ఉత్తరాంధ్రలో ఏమైనా మార్పు కనిపిస్తోందా అన్నదే అంతటా చర్చ. గత ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బ కొట్టిన ఉత్తర కోస్తా జిల్లాలలో అమరావతి రాజధాని ఉద్యమ ఫలితంగా రెండు జిల్లాల్లో టీడీపీ మెల్లగా పుంజుకుంది అంటున్నారు.

ఇపుడు టీడీపీ ఆలోచనలు అన్నీ కూడా ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల మీదనే తిరుగుతున్నాయి. ఈ జిల్లాల్లో కనుక కదలిక వస్తే చాలు సైకిల్ పరుగులు తీయడం ఖాయమని అని అంచనా వేసుకుంటున్నారు. ఈ మూడు జిల్లాలు కలుపుకుని 34 అసెంబ్లీ సీట్లు ఉండడమే కారణం. దాంతో సగం ఏపీలో బలం పెరిగితే వైసీపీని గట్టిగానే ఢీ కొట్టగలమని కూడా టీడీపీ లెక్కలు వేసుకుంటోంది. ఇక విశాఖను రాజధానిగా చేస్తాను అంటూ జగన్ ఏకంగా అసెంబ్లీలోనే చట్టం చేశారు. మరి దాని మీద జనాభిప్రాయం ఎలా ఉందో లోకల్ బాడీ ఎన్నికల్లో తేలుతుంది అంటున్నారు.

విశాఖ సహా ఉత్తరాంధ్రవాసులు ఎవరూ రాజధాని కోరుకోవడం లేదని టీడీపీ తమ్ముళ్ళు గట్టిగా ఊదరగొడుతున్నారు. స్థానిక ఎన్నికల్లో టీడీపీ గెలుపు ద్వారా అది రుజువు చేస్తారని కూడా వారు అంటున్నారు. దీంతో ఎలాగైనా వైసీపీని ఈ మూడు జిల్లాల్లో ఓడించాలంటూ చంద్రబాబు నుంచి తమ్ముళ్ళకు గట్టిగానే ఆదేశాలు వెళ్లాయి. ఒకసారి కనుక వైసీపీ ఓడితే ఇక రాజధాని ప్రసక్తి ఉండదని కూడా అంటున్నారు.వైసీపీ విషయానికి వస్తే విశాఖ సహా ఉత్తరాంధ్ర జిల్లాల్లో 2019 నాటి బలాన్ని నిలబెట్టుకోవడం చాలా అవసరం.

అదే సమయంలో టీడీపీకి జనం మద్దతు లేదని నిరూపించాల్సిన బాధ్యత కూడా ఆ పార్టీ మీద ఉంది. లోకల్ బాడీ ఎన్నికల్లో కనుక టీడీపీ తలెత్తుకుని నిలబడితే రేపటి రోజున జగన్ కలల రాజధాని విశాఖకే గండి పడుతుంది అని కూడా వైసీపీలో ఆందోళన రేగుతోంది. దాంతో పాటు వైసీపీకి కూడా పై నుంచి బాగానే ఆదేశాలు వచ్చాయి.

మూడు జిల్లాల్లో ఫ్యాన్ గిర్రున తిరగాల్సిందే అంటున్నారు. ఈ క్రమంలో అవసరం అయితే జగన్ తో భారీ బహిరంగ సభను ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయడానికి కూడా వైసీపీ వ్యూహకర్తలు రెడీ అవుతున్నారు. మొత్తానికి ఏపీ పాలిటిక్స్ ని పదమూడు కాదు మూడు జిల్లాలే తేల్చేస్తాయి అంటున్నారు.

# నాలుగు రాజధానుల రచ్చ

**బెంగాల్, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** ఇదేదో కొత్త సినిమా టైటిల్ కాదు. రాజకీయ తెరపై పండుతున్న సిసలైన పాలిటిక్స్. ఏపీలో మూడు రాజధానుల గొడవ ఇంకా అలాగే ఉంది. పక్కన తమిళనాడులో రెండు రాజధానులు కావాలని అంటున్నారు. కర్నాటకలో కూడా రెండో మూడో రాజధానులు కావాలని డిమాండ్ ఉంది. ఇక ఉత్తరాంఖండ్ సర్కార్ రెండు రాజధానులను చేసేసింది. జార్ఖండ్ ప్రభుత్వం అయితే అయిదు రాజధానులు అంటోంది. ఇవన్నీ రాష్ట్రాల డిమాండ్లు అయితే దేశంలో సరికొత్త డిమాండ్ వినిపిస్తోంది. అది నాలుగు రాజధానులు కావాలన్నది ఒక పెద్ద నినాదంగా మారుతోంది.భారత దేశం పెద్దది. భోగోళికంగా జనాభా పరంగా కూడా దక్షిణాసియాలోని పెద్ద దేశాలలో ఒకటి. అటువంటి ఇండియాకు ఒక్కటే రాజధాని ఏంటి మరీ చిన్నతనంగానూ అంటున్నారు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ. ఈ దేశానికి నాలుగు దిక్కులా నాలుగు రాజధానులు కావాల్సిందే అంటున్నారు. ఇంత సువిశాల దేశంలో ఒకే చోట రాజధాని ఉంటే ప్రజలకు ప్రగతి ఫలితాలు కూడా అందవని కొత్త వాదన వినిపిస్తున్నారు. నాలుగు రాజధానులలో పాలన సాగించాలని సూచిస్తున్నారు. మరి దీని మీద ఇపుడు ఆలోచనాపరులు, మేధావులు అధ్యయనం చేస్తున్నారు.జగన్ మూడు రాజధానులు అంటే ఆయనకు పాలన ఏమీ తెలియదు అని తిక్క అని, పిచ్చి తుగ్లక్ అని అన్న వారు ఏపీలో నిండా చాలామందే ఉన్నారు. మరి మమతా బెనర్జీని ఏమంటారు. ఆమె పదేళ్ల పాటు అతి పెద్ద రాష్ట్రానికి సీఎంగా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేత. అటువంటి మమత బెనర్జీ పాలనా సౌలభ్యంతో పాటు ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా దేశంలో రాజధానులు పెంచాలని కోరుతున్నారు. ఇక వివిధ రాష్ట్రాలలో కూడా కొత్త రాజధానుల డిమాండ్ వచ్చింది అంటే ఏపీలో జగన్ మూడు రాజధానుల స్ఫూర్తితోనే అని తప్పక చెప్పాల్సిందే కదా. అలా ఆలోచించినపుడు జగన్ దూరదృష్టితోనే మూడు రాజధానుల ప్రతిపాదన చేశారనుకోవాలి.ఇపుడు సమాజం మారుతోంది. చైతన్యం కూడా వస్తోంది. పూర్వం మాదిరిగా ఒక్క చోటనే అన్నీ ఉంచి దేవుడి గది మాదిరిగా మొక్కులు చెల్లించుకోండి అంటే ఊరుకునే తరం కాదిపుడు. పైగా జనాల అభిరుచులు మారాయి. ఆకాంక్షలు కూడా పెరుగుతున్నాయి. రాజధాని అంటే కచ్చితంగా అభివృద్ధి ఉంటుంది అని అంతా నమ్ముతున్నారు. అందుకే ఆ పేరు మీదనే వికేంద్రీకరణ జరపమంటున్నారు. ఇక రాజధాని అన్నది ప్రగతి తో పాటు గర్వానికి రాజసానికి కూడా చిహ్నంగా మారుతోంది. రాజధాని చేయడానికి మా ప్రాంతం ఏం తీసిపోయింది అన్న ఆలోచనలు వస్తున్నాయి. అది వివక్షకు కూడా దారితీసి కొత్త ఉద్యమాలు కూడా పుట్టుకువచ్చేలా ఉన్నాయి. అందుకే తెలివైన వారు చేసేది వికేంద్రీకరణ పాలనే. జగన్ ఈ దేశంలో అందరి కంటే ముందే ఈ విషయంలో ఉన్నారని అంటున్నారు. మరి జగన్ మూడు రాజధానులు సాకారం అయిన నాడు దేశంలో నాలుగు రాజధానుల ఉద్యమం గట్టిగా ఊపందుకున్నా ఆశ్చర్యం లేదు.

# రైతుల పోరాటంపై అంతర్జాతీయ చర్చ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** ఢిల్లీలో రైతుల పోరాటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమవుతుంది. రైతుల పోరాటం పై పాప్ సింగర్ రిహానా ట్వీట్‌తో ప్రపంచ వ్యాప్తంగా సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. మనమెందుకు దీని గురించి మాట్లాడటం లేదు అంటూ రైతుల ఉద్యమంపై సీఎన్ఎన్ ప్రచురించిన కథనాన్ని జోడిస్తూ రిహానా చేసిన ట్వీట్ ట్విటర్‌లో ట్రెండ్ అయ్యింది. ఇక దీనిపట్ల ట్విట్టర్‌కు నోటీసులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. దీంతో వివాదం కొత్త మలుపు తీసుకుంది.సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటం మరోసారి అంతర్జాతీయంగా హాట్ టాపిక్ అయ్యింది. రైతు ఉద్యమంపై సీఎన్ఎన్ ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనాన్ని జోడిస్తూ.. పాప్ సింగర్ రిహానా చేసిన ట్వీట్ కి అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ మేన కోడలు మీనా హారీస్, పర్యావరణ పరిరక్షణ కార్యకర్త గ్రేటా థనబర్గ్.. రైతు ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. అయితే, రిహానా ట్వీట్‌పై బాలీవుడ్ కంగనా రనౌత్ సీరియస్ అయ్యింది.కంగనా కూడా రిహానా బాటలోనే.. ఉద్యమం చేస్తున్నది రైతులు కాదు.. దేశాన్ని విభజించాలనుకుంటున్న ఉగ్రవాదులు అంటూ ట్వీట్ చేసింది. దేశాన్ని ముక్కలుముక్కలుగా చేసి, చైనా కాలనీగా మార్చాలనుకుంటున్నారు. మీలా మా దేశాన్ని అమ్మాలనుకోవడం లేదు. అందుకే ఎవరూ మాట్లాడటం లేదు" అంటూ రిహానా పై విరుచుకుపడింది.మరోవైపు ఇంటర్నేషనల్ సెలెబ్రిటీల ట్వీట్లతో అప్రమత్తమైన విదేశాంగశాఖ, కావాలని కొందరు బాధ్యతా రహితమైన ట్వీట్లు చేస్తున్నారని విమర్శించింది. ట్రాక్టర్ల ర్యాలీ సందర్భంగా పోలీసులు సంయమనంతోనే ఉన్నారని తెలిపింది. దేశవ్యతిరేక హ్యాష్ ట్యాగ్‌లు ట్రెండ్ అవడం పట్ల ..ట్విట్టర్‌పై కేంద్రం ప్రభుత్వ సీరియస్సయ్యింది. తమ ఆదేశాలను పాటిస్తారా..లేక చర్యలు తీసుకోవాలా..అంటూ నోటీసులిచ్చింది.

# రాముడు చుట్టూ రాజకీయాలు

**విజయవాడ, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** అవును నిజమే. ఇప్పుడు రాముడే రాజకీయం. రాముడే ప్రజాక్షేత్రం.. రాముడే రాజకీయ తంత్రం.. రాముడే రాజకీయాలకు మంత్రం. అంతా అలాగే ఉంది. ఏ పాలిటిక్స్ చూసినా రాముడు రాముడు రాముడే. అంతే. రాముడు చుట్టూనే వైఫైలా తిరుగుతుంది రాజకీయం. రాముడికి ఏ మాత్రం దూరంగా పోయినా.. ప్రజలకు గురుత్వాకర్షణ శక్తి పని చేయకుండా పోతుందని.. పార్టీ జనాలకి దూరంగా పోతుంది అని.. అక్కడక్కడే తిరుగుతోంది.మొన్నటి దాకా.. ఆంధ్రాలో రామ తీర్థం ఇష్యూ చూశాం. కదా.. రాముడి దగ్గర మొదలైన రాజకీయ రథం.. ఏపీ మొత్తం తిరిగింది. ప్రతి పొలిటీషియనూ అదే చేశారు. అందులోవాళ్లు వీళ్లు అని స్పెషల్ గా చెప్పేదేం లేదు. బీజేపీ వాళ్లు నార్మల్ గానే కాస్త ఎక్కువ చేస్తారు. ఆ విషయం అందరికీ తెలిసిందే కదా. ఇక నేషనల్ పాలిటిక్స్ లో కూడా రాముడే రాజకీయాలకు అర్ధం పర్ధం.. పరమార్ధం చూపుతున్నారు. ఆయన్ని అడ్డుగా పెట్టుకుని.. రాజకీయంగా ఎదగాలని చూసే పార్టీలు ఫుల్ గా పెరుగుతున్నాయి. బీజేపీ ఎప్పటి నుంచో ఇదే లైన్ లో ఉంది ఆ విషయం అందరికీ తెలిసిందే. నిన్న మొన్న కూడా తెలంగాణలో ఎంత రచ్చ జరిగిందో చూశాం కదా. టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అన్నట్లు ఫైటింగ్ జరిగింది. ఇక తెలంగాణ ఎవ్వారం అలా వదిలేస్తే.. నేషనల్ గా కూడా అదే నడుస్తోంది.ది మోస్ట్ సెక్యులర్ పార్టీ ఇన్ కంట్రీ అని చెప్పుకునే.. కాంగ్రెస్ కూడా సైడ్ స్టాండ్ వేస్తోంది. రాముడి సైడ్ నుంచుంటోంది. లేదంటే.. బీజేపీ ఇంకా ముందుకు పోతుందని.. ఆల్రెడీ వెనకపడ్డ తాము ఇంకా వెనకపడి పోతాం అంటూ.. రాముడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తే.. పార్టీకి కలిసి వస్తుంది అని నమ్ముతున్నారు కావచ్చు. లేదంటే రాముడి దయతో ముందుకు నెట్టుకుని వెళ్లొచ్చు అనుకుంటున్నారు కావచ్చు. అందుకే.. కాంగ్రెస్ యూత్ వింగ్ కూడా.. వసూళ్లు మొదలుపెట్టింది. అయోధ్య రాముడి కోసం చందాలు వసూల్‌చేస్తూ.. రామ భక్తితో పాటు.. దైవ భక్తి కూడా చూపిస్తున్నారు. మరి ఈ ప్రయాణం.. కాంగ్రెస్ కి ఎంత కలిసి వస్తుందో చూడాలి.

# టార్గెట్ సౌత్...

**బెంగళూరు, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితిల్లోనూ అధికారం కైవసం చేసుకునే దిశగా నాయకులు దృష్టి పెట్టారు. అయితే.. దీనిలో ప్రధానంగా నాయకుల పాత్ర ఉన్నప్పటికీ దీనికి మించి మరింత దూకుడు ప్రదర్శించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. దీనిలో భాగంగా మీడియా మేనేజ్ మెంట్ వైపు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే టీవీ 9 మాజీ సీఈవో రవి ప్రకాశ్‌తో బీజేపీ పెద్దలు సంప్రదింపులు జరిపినట్టు తాజాగా వెలుగు చూసింది. దీని ప్రకారం.. ఒకే సారి నాలుగు వార్తా ఛానెళ్లను రంగంలోకి దింపేందుకు బీజేపీ వ్యూహం రచిస్తోంది.ఈ నాలుగు ఛానెళ్లు కూడా బీజేపీకి అనుకూలంగా ఉండడంతోపాటు.. బీజేపీని అధికారంలోకి తెవడం లేదా.. రెండు తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేసేలా పని చేస్తాయట. ఇప్పటికే వీటికి సంబంధించిన సిబ్బందిని కూడా రిక్రూట్‌మెంట్ చేసుకున్నారని తెలుస్తోంది. వీరికి ప్రత్యేకంగా బెంగళూరులోని బీజేపీకి అనుకూల కన్నడ ఛానెల్‌లో శిక్షణ కూడా ఇస్తున్నారని సమాచారం. ఈ ఏడాది చివరి నాటికి ఈ నాలుగు ఛానెళ్లు ప్రసారాలు ప్రారంభిస్తాయని బీజేపీ నేతల మధ్య గుసగుస మొదలైంది. తెలంగాణలో కేసీఆర్‌కు, ఏపీలో సీఎం జగన్‌కు ప్రత్యేకంగా సొంత ఛానెళ్లుఉన్నాయి. అదే విధంగా టీడీపీ అధినేత చంద్రబాబు అనుకూలంగా మెజార్టీ న్యూస్ ఛానెళ్లు, రెండు పేపర్లు పనిచేస్తున్నాయన్న ప్రచారం ఎప్పటి నుంచో ఉంది.ఈ క్రమంలో తాము కూడా ఛానెళ్లు పెట్టుకోవాలని బీజేపీ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో బీజేపీని సమర్ధించే మీడియా ఇప్పటి వరకు లేదు. ఒక్క తెలంగాణలో మాత్రం వీ6 ఛానెల్, వెలుగు పేపర్ ఉన్నాయి. వీటికి ఇప్పుడు రాజ్‌న్యూస్ కూడా తోడవుతోంది. అయితే.. ఇప్పటి వరకు కేంద్రంలోని బీజేపీ పెద్దలు పెద్దగా రెండు తెలుగు రాష్ట్రాలపై దృష్టి పెట్టలేదు. అయితే.. ఇప్పుడు కేంద్రంలో సమీకరణలు మారిన నేపథ్యంలో అమిత్ షా నుంచి ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా దృష్టిపెట్టారు. పలువురికి కేంద్రంలో పదవులు ఇచ్చారు.ఇక తెలుగు రాష్ట్రాల్లో సోషల్ మీడియాను బీజేపీ విస్తృతంగా వాడుకుంటోంది. గత దుబ్బాక, గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ గెలుపులో సోషల్ మీడియా కూడా కీలక పాత్ర పోషించింది. ఇక ఇప్పుడు మెయిన్ స్ట్రీమ్ మీడియాను కూడా బాగా వాడుకునేందుకే ఈ సరికొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే మీడియా ద్వారా కూడా బీజేపీని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంపై నేతలుదృష్టి పెట్టారు. దీనిలో భాగంగానే ఏకంగా ఒకేసారి నాలుగు ఛానెళ్లను ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. మరికొద్ది నెలల్లోనే ఈ ఛానెళ్లు అందుబాటులోకి వస్తాయని కమలం పార్టీ నాయకులు ఆఫ్ ది రికార్డుగా చెబుతుండడం గమనార్హం.

# శ్రీవారిని దర్శించుకున్న ఎస్ఈసీ నిమ్మగడ్డ

**తిరుమల ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** తిరుమల శ్రీవారిని గురువారం ఉదయం ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ దర్శించుకున్నారు. ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ప్రార్థించానని నిమ్మగడ్డ తెలిపారు. అలాగే ఎంపీ జీవీఎల్ నరసింహారావు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ అయోధ్య రామమందిర నిర్మాణానికి ప్రజలందరూ విరాళిస్తున్నారన్నారు. హిందువులకు అయోధ్య రామాలయం ఆరాధ్య దేవాలయంగా విరాజిల్లనుందన్నారు. దేశం ఆర్థిక ప్రగతి సాధించాలని శ్రీవారిని ప్రార్థించానని ఎంపీ జీవీఎల్ తెలిపారు.

# దళిత, గిరిజనులకు కేంద్ర బడ్జెట్ లో అన్యాయం

**విశాఖపట్నం ఫిబ్రవరి 4,(ప్రజాపాలన) :** దళితుల ప్రస్తావన లేని కేంద్ర బడ్జెట్ మరింత అసమానతలను పెంచే విధంగా ఉందని దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు జె.వి. ప్రభాకర్ పేర్కొన్నారు. వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో జె. వి. ప్రభాకర్, బొడ్డు కళ్యాణరావు, చింతాడ సూర్యంలు మాట్లాడుతూ దళిత గిరిజనులకు 11.6 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కేంద్రం నిధులను కేటాయించకపోవడం బాధాకరమన్నారు. మౌలిక సదుపాయాల కల్పన పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల లోకి ఎఫ్. డి. ఐ. అనుమతించడం తగదన్నారు. కేంద్రం ప్రకటించిన బడ్జెట్ దళిత, గిరిజన యువతను నిరాశపరిచిందన్నారు. అనేక రకాల షెస్ లు విధించడం ద్వారా నిరుపేదలు ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. నిరుద్యోగ దళిత యువత కు నేషనల్ షెడ్యూల్ క్యాస్ట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా వచ్చే నిధులు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కేవలం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు మూడు లక్షల కోట్లు కేటాయించడం కేంద్రానికి తగదన్నారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు మరింత పేదరికంలో పడేటట్లు కేంద్ర బడ్జెట్ ఉందని వారు పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన దళిత, గిరిజనులకు బడ్జెట్లో కేటాయింపులు జరగాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి ప్రతినిధులు జి. రాంబాబు, కె. రాముడు, బి. అప్పారావు, బి మోహన్ బాబు, పి. వి .ఆర్. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనాతో భారీగా పడిపోయిన గోల్డ్ సేల్స్



**ముంబై, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** గ్లోబల్ గోల్డ్ డిమాండ్ 2020లో 11 ఏళ్ల కనిష్టానికి పడిపోయింది. ముఖ్యంగా కరోనా కారణంతో తలెత్తిన ఇబ్బందులతో దేశవ్యాప్తంగా కన్జ్యూమర్ సెంటిమెంట్ దెబ్బతింది. అంతేకాక అక్టోబర్ – డిసెంబర్ క్వా ర్టర్‌లో కూడా డిమాండ్ బలహీనంగానే ఉన్నట్టు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్(డబ్ల్యూజీసీ) తన రిపోర్ట్‌లో పేర్కొంది. మొత్తంగా 2020లో గోల్డ్ డిమాండ్ 3,759.6 టన్నులుగా నమోదైనట్టు డబ్ల్యూజీసీ చెప్పింది. 2019లో మొత్తం కన్జ్యూమర్ డిమాండ్ 4,386.6 టన్నులుగా ఉంది. చివరిసారి 2009లో 3,385.8 టన్నులుగా గోల్డ్ డిమాండ్ ఉన్నట్టు డబ్ల్యూజీసీ 2020 గోల్డ్ డిమాండ్ ట్రెండ్స్ రిపోర్ట్‌లో వెల్లడించింది. కేవలం నాలుగో క్వార్టర్‌లోనే గ్లోబల్ గోల్డ్ డిమాండ్ ఇయర్ ఆన్ ఇయర్ 28 శాతం తగ్గి 783.4 టన్నులుగా ఉంది. ఇది కిందటేడాది అక్టోబర్–డిసెంబర్ కాలంలో 1,082.9 టన్నులుగా రికార్డయినట్టు రిపోర్ట్ చెప్పింది.గ్లోబల్ గోల్డ్ జ్యువెలరీ డిమాండ్ కూడా 2020లో 34 శాతం తగ్గి 1,411.6 టన్నులుగా ఉంది. ఇది కిందటేడాది 2,122.7 టన్నులుగా ఉన్నట్టు డబ్ల్యూజీసీ వెల్లడించింది. కేవలం నాలుగో క్వార్టర్‌నే తీసుకుంటే గోల్డ్ జ్యువెలరీ డిమాండ్ 13 శాతం తగ్గి 515.9 టన్నులుగా నమోదైంది. కరోనా వైరస్ మహమ్మారితో రెండో క్వార్టర్‌లో గోల్డ్ డిమాండ్ బాగా పడిపోయింది. పడినప్పటి నుంచి కోలుకునేందుకు జ్యువెలరీ ఇండస్ట్రీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మెల్ల మెల్లగా రికవరీ అవుతోంది. 2020 ఏడాదంతా గోల్డ్ మార్కెట్‌లో కరోనా వైరస్ ప్రభావం ఉన్నట్టు డబ్ల్యూజీసీ సీనియర్ మార్కెట్స్ అనలిస్ట్, రీసెర్చ్, లూయిస్ స్ట్రీట్ తెలిపారు. నాలుగో క్వార్టర్లో కూడా ఈ ప్రభావం ఇలానే ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న లాక్‌డౌన్‌లు, ఆర్థిక బలహీనతలు, పెరిగిన గోల్డ్ ధరలు డిమాండ్‌ను పడేశాయని చెప్పారు. మరోవైపు గోల్డ్ బ్యాక్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్(గోల్డ్ ఈటీఎఫ్‌లకు) కు మాత్రం గ్రోత్ రికార్డయింది. 2020లో ఈటీఎఫ్‌ల డిమాండ్ 120 శాతం పెరిగి 877.1 టన్నులుగా ఉంది. సెంట్రల్ బ్యాంక్‌లు కొనుగోలు చేసే గోల్డ్ 668.5 టన్నుల నుంచి 273 టన్నులకు పడిపోయింది. అంటే కిందటేడాదితో పోలిస్తే 59 శాతం మేర సెంట్రల్ బ్యాంక్‌ల కొనుగోళ్లు తగ్గాయి. ఇండియాలో గోల్డ్ డిమాండ్ కూడా 2020లో 35 శాతం తగ్గి 446.4 టన్నులుగా రికార్డయింది. కరోనా వల్ల నెలకొన్న ఇబ్బందులతో, ధరలు అధికంగా ఉండటంతో డిమాండ్ తగ్గినట్టు పేర్కొంది. అయితే ఈ ఏడాది ఇండస్ట్రీ రికవరీ అవ్వొచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వం తీసుకునే సంస్కరణలు.. ఇండస్ట్రీని బలోపేతం చేయొచ్చని అభిప్రాయపడింది. 2019లో ఇండియాలో గోల్డ్ డిమాండ్ 690.4 టన్నులుగా ఉంది.

# ఎన్నికలకు పటిష్ట భద్రత

**గుంటూరు ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో నరసరావుపేట సబ్ డివిజన్‌లో పర్యటించారు. నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జొన్నలగడ్డ, అల్లూరి వారిపాలెం రొంపిచర్ల గ్రామాలలోని నామినేషన్ కేంద్రాలను సందర్శించి, నామినేషన్ ప్రక్రియను, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. రెండవ దశ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించడానికి రావడం జరిగిందని,నామినేషన్ ప్రక్రియ ప్రశాంతముగా జరుగుతుందని తెలిపారు. పోలీస్ అధికారులు నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారని,సబ్ డివిజన్ పరిధిలోని అత్యంత సమస్యాత్మక ,సమస్యాత్మక గ్రామాలను ముందే తెలుసు, ఆయా గ్రామాల్లో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నామినేషన్ ప్రక్రియకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన భద్రత చర్యలు చేపట్టారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణములో స్వేచ్ఛగా, పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి కావాల్సిన అన్ని భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు.కావున ప్రజలు కూడా పోలీస్ వారికి సహకరించి త పరిధిలో ఏటువంటి అల్లర్లు, సమస్యలు సృష్టించే వారు ఉంటే దగ్గరలోని పోలీస్ వారికి వెంటనే సమాచారాన్ని అందించాలని తెలిపారు.

# అందరి చూపు.. తిరుపతి వైపు

**తిరుపతి, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** అత్యంత కీలకమైన తిరుపతి పార్లమెంటు స్థానానికి ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం కనిపిస్తోంది. దీనిని గెలిచి తీరాలని ప్రధాన ప్రతిపక్షం టీడీపీ రెండు నెలల నుంచి తీవ్రస్థాయిలో ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ఇప్పటికే అభ్యర్థిని కూడా ప్రకటించింది. కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి ఇప్పటికే ప్రచారంలో ఉన్నారు. మరోవైపు తిరుపతి ఉప ఎన్నిక కోసం టీడీపీ ఏకంగా 200 మంది నేతలతో ఓ కమిటీ వేయడంతో పాటు ఓ వార్ రూమ్ కూడా ప్రారంభించింది.ఇక, బీజేపీ-జనసేనల నుంచి ఉమ్మడి అభ్యర్థిని రంగంలోకి దింపే ఆలోచన చేస్తున్నారు. బీజేపీ తమ పార్టీ అభ్యర్థినే రంగంలోకి దింపాలని పక్కా ప్లానింగ్‌తో ఉంది. ఈ మూడు పార్టీల మధ్య ఈ నియోజకవర్గంలో ఉప పోరు హోరా హోరీగా సాగనుంది. అయితే.. వైసీపీ నేతల మధ్యమాత్రం సఖ్యత లోపించిందని అంటున్నారు పరిశీలకులు. తాజాగా జరుగుతున్న రాజకీయ వివాదంలో పంచాయతీ ఎన్నికలకు వైసీపీ భయపడుతోందని టీడీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే. దీనికి చెక్ పెడుతూ.. పంచాయతీ ఎన్నికలది ఏముంది..త్వరలోనే జరగనున్న తిరుపతి పార్ల మెంటు స్థానంలో మీ ప్రతాపం-మాప్రతాపం తేల్చుకుందామని రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నాయకులు టీడీపీ నేతలకు సవాళ్లురువ్వుతున్న విషయం తెలిసిందే.అయితే.. అనుకున్న రేంజ్ లో మాత్రం తిరుపతిలో వైసీపీ నాయకులు కలిసి కట్టుగా పనిచేయడం లేదని తాజాగా వెలుగు చూసిన అంశం. ఇక్కడ మంత్రుల విషయంలో ఎమ్మెల్యేలు ఎవరికివారుగా ఉన్నారు. ఇద్దరు మంత్రులు దూకుడుగా ఉండి తమను డమ్మీలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యేలు కలసి కట్టుగా లేకపోవడంతోపాటు ఎవరికివారే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఈ ప్రభావం.. పార్లమెంటు ఉప ఎన్నికపై ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. ఈ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే శ్రీకాళహస్తి, తిరుపతి నియోజకవర్గాల్లో చిత్తూరు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేల పెత్తనం ఎక్కువుగా ఉందట. ఇక సత్యవేడులో వైసీ?పీ ఎమ్మెల్యే ఆదిమూలం పూర్తిగా డమ్మీ అయిపోయారంటున్నారు.ఇక, నెల్లూరు జిల్లా పరిధిలోకి వచ్చే సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లో నెల్లూరు జిల్లా మంత్రి అనిల్ కుమార్ పెత్తనం ఎక్కువగా ఉంది. ఈ పరిణామాలపై గుస్సాగా ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలు.. తమకు అవకాశం రాకపోతుందా? అని ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు తిరుపతి ఉప ఎన్నిక తెరమీదకు రావడంతో ఎవరికి వారు మౌనంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ ప్రభావం ఖచ్చితంగా తిరుపతి పార్లమెంటు ఎన్నికపై పడుతుందని అంటున్నారు పరిశీలకులు. మరి అధిష్టానం ఏం చేస్తుందో.. గెలుపు గుర్రం ఎక్కాలనే వ్యూహం ఏమేరకు ఫలిస్తుందో చూడాలి.

# ఎన్నికలు.. ఎవరికి లబ్ది

**విజయవాడ, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఎన్నికల నిర్వహణకు సిద్దమౌతున్నారు. కాగా గతంలో సగంలో ఆగిపోయిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను పూర్తి చేయకుండా పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడంలో కుట్ర ఉందని అధికార పక్షం వైసిపి ఆరోపిస్తోంది. ప్రతిపక్ష పార్టీ టిడిపికి లబ్ధి చేకూర్చేందుకే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ తెచ్చారని వైసిపి ఆరోపించింది. అయితే గతంలో మధ్యలో నిలిచిపోయిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను తిరిగి ప్రారంభిస్తే ప్రతిపక్ష పార్టీలు నిమ్మగడ్డకు సహకరించే అవకాశం లేదు. ఆ పార్టీలు ఆ ఎన్నికల్లో జరిగిన ఏకగ్రీవాలన్నింటినీ రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. టిడిపి, బిజెపి, సిపిఐ ఇదే డిమాండ్లను చేస్తున్నాయి. అప్పుడు కొన్ని ఏకగ్రీవాలు వివాదస్పదం కావడంతో ప్రతిపక్ష పార్టీలు, అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లారు. ఈ కేసు హైకోర్ట్‌లో పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే ప్రకటించిన ఏకగ్రీవాలను కొట్టివేసే అధికారం ఒక్క కోర్టుకు మాత్రమే ఉంది. ఏకగ్రీవాలు అయినప్పటికీ డిక్లేర్డ్ చేయని కొన్నింటిని మాత్రం అప్పట్లో నిమ్మగడ్డ రమేష్‌కుమార్ పెండింగ్‌లో పెట్టారు. వాటిని తిరిగి నిర్వహించే అధికారం నిమ్మగడ్డకు ఉంటుంది. కానీ ఈ ఎన్నికలను ముందు జరపడం కన్నా పంచాయతీ ఎన్నికలు ముందు జరిపితే అన్ని పార్టీలు సహకరిస్తాయని ఎస్ఇసి భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం టిడిపికే లబ్ది చేకూరుస్తుందని వైసిపి ఆరోపిస్తోంది. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు... పార్టీలతో సంబంధం లేకుండా రెండు గ్రూపులుగా విడిపోతారని, అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్న గ్రూపు సహజంగానే టిడిపి పంచన చేరుతుందని, దీంతో టిడిపికి అదనపు బలం చేకూరుతుందని వైసిపి వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ఎన్నికల తర్వాత జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరిగితే అప్పటికే గ్రూపులుగా చీలిన ప్రజలు ఆ ఎన్నికల్లోనూ అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటేసే ప్రమాదముందని, ఇది ఒక రకంగా టిడిపికి లబ్ది చేకూర్చడమేనని భావిస్తోంది. అలా కాకుండా జెడిపిటిసి, ఎంపిటిసి ఎన్నికలే ముందుగా జరిగితే పార్టీల సింబల్స్ పైన జరుగుతాయని, తమ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాల కారణంగా ప్రజల్లో అత్యధిక భాగం తమ పార్టీకే ఓటు వేస్తారని వైసిపి అంటోంది. కానీ అదే పంచాయతీ ఎన్నికలు జరిగే రెండు వర్గాలుగా ప్రజలు చీలిపోవడం వల్ల కొంత ఓటుబ్యాంక్ దెబ్బతినే అవకాశముంటుందని భావిస్తోంది. కాగా పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్ అయిన నేపథ్యంలో టిడిపి దూకుడు పెంచింది. పార్టీ రహితంగా ఎన్నికలు జరగుతున్నప్పటికీ అన్ని పంచాయతీల్లోనూ టిడిపి అభ్యర్థులు నామినేషన్ వేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కిందిస్థాయి వరకు తీసుకెళ్లి పార్టీ కేడర్‌ను అన్ని పంచాయతీల్లో యాక్టివేట్ చేయాలని పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌లకు సందేశాలను పంపింది.



# ఎన్నికల్లో ఎవరి వ్యూహాలు వారివే

**కడప, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** జిల్లాలోని తొలిదశలో కడప, రాజంపేట, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 206 పంచాయతీల్లో ఎన్నికల పర్వం కొనసాగుతోంది. ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్ నియోజకవర్గాల పరిధిలోని 206 పంచాయతీల్లో 1,477 సర్పంచ్, 2,068 వార్డులకు 4,265 నామినేషన్లు దాఖలయ్యాయి. తొలిదశలో నామినేషన్లు పూర్తి చేసుకున్న అధికార పార్టీకి చెందిన ఆశావహులు వివిధ రకాలుగా పదవులు దక్కించుకునే ప్రయత్నాలకు తెరలేపారు. అట్లూరు మండలంలోని ఓ పంచాయతీలో అధికార పార్టీకి చెందిన ఆశావహులు కుదిరితే ఏకగ్రీవాలు, లేకుంటే ప్రత్యర్థి పార్టీ మద్దతుదారు బలమైన అభ్యర్థి కావడంతో రాజకీయ పెద్దల సహాయంతో పార్టీ మార్పిడికి పాల్పడడం వంటి పద్ధతులతో ముందుకు సాగుతుండడం గమనార్హం. కాశినాయన మండలంలోని ఓ మూడు పంచాయతీల్లో వేలం పాటల ద్వారా పదవులు చేజిక్కించుకునే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. చాపాడు మండలంలోని ఆరు పంచాయతీల్లో పంచాయతీ పెద్దల సమక్షంలో సంప్రదింపుల ద్వారా ఏకగ్రీవ ప్రయత్నాలు సాగుతున్నాయి. మరో పంచాయతీలో దేవాలయ నిర్మాణానికి రూ.10 లక్షల చెల్లించి, సర్పంచ్ పదవిని దక్కించుకునే ఎత్తుగడల వ్యూహాలు జోరందుకున్నాయి. మూడో దశకు సంబంధించి నందలూరు మండలంలోని ఓ పంచాయతీలో ఓ ఎన్ఆర్ఐ రూ.30 లక్షలతో పదవి దక్కించుకునేందుకు బేరసారాలకు దిగినట్లు సమాచారం. జిల్లా వ్యాప్తంగా మరికొందరు డబ్బు పంపిణీతో పాటు కేసులు, ఇతర అవసరాలను ఉపయోగించుకుని కొంతమొత్తాల్ని చెల్లించి పదవులు దక్కించుకునే ప్రయత్నాలు జోరుగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. గండికోట ఫేజ్-2 పునరావాస గ్రామాలైన బుక్కపట్నం, బొమ్మేపల్లి, దత్తాపురం, చౌటిపల్లి పంచాయతీ ప్రజలు ఎన్నికలను బహిష్కరించే యోచనలో ఉన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ముద్దనూరు, కొండాపురం తదితర మండలాల్లోని వివిధ పంచాయతీల్లో చెట్టుకొకరు పుట్టకొకరు చేరిన నేపథ్యంలో ఓటుహక్కు ఎలా వినియోగించుకోవాలని, తమను ఒక పంచాయతీగా ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తుండడం గమనార్హం.

# గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణాలు

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** పంచాయతీ సమరనాదాలు గ్రామ సీమలను వేడి పుట్టిస్తున్నాయి. అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంటోంది. అంతవరకూ అన్నా.. తమ్ముడు... అక్కా... చెల్లి... బావ... బావమరిదీ అంటూ ఇలా సొంత, పర అనే బేధం లేకుండా ఒకరినొకరు పిలుచుకుంటూ కలసి మెలసిన జనం మధ్య పంచాయతీ ఎన్నికల గీతలు ఇప్పుడు గీయబడుతున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలంటేనే కులం, ధనం, అధికార బలం అన్నీ ఒక దాని వెంట నడుస్తూ జనాన్నీ అందులోకి దించుతాయన్నది చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కలిసి ప్రజల మధ్య రాజకీయ కాకను రగిలిస్తాయనడంలో ఎలాంటి సందేహం ఉండక్కర్లేదు. పైగా అనేక సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఎన్నికలైనందున గ్రామాల్లో ఉత్సాహం కాసింత కనిపిస్తోంది.అధికార వైసిపిలో ఆశావహుల సంఖ్య కోకొల్లలుగా ఉంటే... ప్రధాన ప్రతిపక్ష తెలుగుదేశంలో మాత్రం నాయకత్వం ఉన్నా ఈ ఎన్నికల్లో ఆర్థికంగా చేతులు కాల్చుకోవడం దేనికన్న భావన బయటపడుతోంది. జిల్లాలో అనేక చోట్ల మొదల విడత ఎన్నికల నేపథ్యంలో అధికార వైసిపికి గ్రూపుల బెడద నెలకొనగా... టిడిపికి పలు చోట్ల అభ్యర్థుల కొరత కనిపిస్తోంది. అధికారంలో ఉన్న పార్టీ వైపు స్థానిక ఎన్నికల్లో ప్రజలు మొగ్గుచూపుతారన్న కారణంతో టిడిపి శ్రేణులు వెనకడుగువేస్తున్నాయి. పైగా వైసిపి ప్రభుత్వం ఈ రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు గ్రామ స్థాయి వరకూ చేరడంతో టిడిపి నేతల్లో గుబులు రేగడం సహజమే. అయితే ఇటీవల దేవాలయాల్లోని విగ్రహాల ధ్వంసం, అపహరణ వంటి అంశాల్లో అధికార పార్టీ విఫలమైందంటూ బిజెపి, జనసేన తో కలిసి గోల చేసిన టిడిపి స్థానికంగా దానిని మలచుకోవాలనే తాహతును పలు చోట్ల ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది.స్థానిక ఎన్నికలంటే పార్టీ జెండాలు, పార్టీ గుర్తులతో జరగకపోయినా గ్రామ సీమల్లో పార్టీలు, స్థానిక నాయకత్వం బట్టే ఆ వెనక జనం నడుస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. అయినా అధికార వైసిపి నాయకులు, ఆ పార్టీ శ్రేణులు పంచాయతీ ఎన్నికల ప్రచారంలో వైసిపి జెండాలతో కోలాహలంగా సాగుతుండగా, ప్రతిపక్ష టిడిపి కార్యకర్తలు కూడా పలు చోట్ల తమ పార్టీ జెండాలతో దర్శనమిస్తున్నారు. స్థానిక ఎన్నికల వాతావరణాన్ని జిల్లాలో చూస్తే పదవుల కోసం ప్రాకులాట మరీ ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అధికంగా కనిపిస్తోంది. అధికారంలో ఉండి పదవి దక్కించుకోలేకపోతే జీవితం వృథా అంటూ ఆ పార్టీ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. గ్రామాల్లో నేతల మధ్య విభేదాల పోరు పలు చోట్ల రచ్చకెక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వైసిపి మద్దతదారులు ఒక పంచాయతీకి పోటీ చేసే వారి సంఖ్య పలు చోట్ల ఇద్దరి నుంచీ ముగ్గురు వరకూ ఉండడం కనిపిస్తోంది. టిడిపిలో ఈ స్థితి లేదు. అత్యధిక పంచాయతీ స్థానాలను గెలిపించుకోవాలంటూ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు బాధ్యతలు పెట్టినా వారు స్థానికంగా ఎవరికీ మద్దతివ్వలేక.... వ్యతిరేకించలేక ఎవరి పని వారు చేసుకొండనే ధోరణితో ఉన్నట్లు స్పష్టమవుతోంది. గ్రామస్థాయిలో ఎవరిని వద్దన్నా సమస్య వస్తుందని, తర్వాత సాధారణ ఎన్నికల్లో తనకు దెబ్బకొట్టే ప్రమాదం ఉందనే అంచనాల్లో స్థానిక ఎమ్మెల్యేలు చూసీచూడనట్లు విభేదాల పోరును వదిలేయడం తొలి విడత జరిగే అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లో కొట్టొచ్చినట్ట కనిపిస్తోంది. అత్యధిక స్థానాలు గెలుచుకోడానికి గానూ ఈ వాతావరణం అధికార పార్టీకి ఉపయోగపడుతుందా? అనే అనుమానాలు రాజకీయ విశ్లేషకులను సైతం చర్చకు తావిచ్చేలా చేస్తున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలానా వ్యక్తినే అధికార వైసిపి మద్దతు పలకుండా వదిలేయడంతో ఇద్దరు ముగ్గురు బరిలో ఉంటే ఓట్లు చీలిపోయే ప్రమాదం తప్పదా? లేదంటే ఈ పోటీలో టిడిపి పూర్తిగా కార్నర్ (ఒక మూలకు) పోతుందా? అనే మీమాంశ నడుస్తోంది. మరో పది రోజుల పాటు ఏదిఏమైనా వేచిచూడాల్సిందే.

# మరో రెండు నెలల పొడిగింపు...

**విజయవాడ, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఇంకా ఎంతకాలం పాటు పదవిలో కొనసాగుతారు అనేది ఇప్పుడు ప్రధాన చర్చగా ఉంది. ఎస్ఇసిగా నిమ్మగడ్డను అసలు సహించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అతని నిర్ణీత పదవి కాలం కన్నా ఒక్కరోజు అదనంగా పదవిలో కొనసాగినా తమకు ఇబ్బందే అన్నట్లుగా అధికార పార్టీ భావిస్తోంది. 2016 ఏప్రిల్ ఒకటో తేదీన రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నిమ్మగడ్డ బాధ్యతలు స్వీకరించారు. నిబంధనల ప్రకారం ఆయన ఐదేళ్ల పాటు పదవిలో ఉండాలి. ఈ లెక్కన నిమ్మగడ్డ ఈ ఏడాది మార్చి 31న రిటైర్ అవుతారు. కానీ నిమ్మగడ్డ వ్యవహారం నచ్చని రాష్ట్ర ప్రభుత్వం మధ్యలోనే ఆయన్ను తొలగించి కనకరాజ్‌ను ఎస్ఇసిగా నియమించిన సంగతి తెలిసిందే. దీనిపై నిమ్మగడ్డ న్యాయపోరాటం చేసి తిరిగి రాష్ట్ర ఎన్నికల అధికారిగా నియమితులయ్యారు. అయితే ఆ న్యాయపోరాట సమయంలో రెండు నెలల పాటు నిమ్మగడ్డ పదవికి దూరంగా ఉన్నారు. ఇప్పుడు ఈ రెండు నెలల కాలాన్ని తిరిగిపొందాలని నిమ్మగడ్డ భావిస్తున్నారు. తన సర్వీసును మార్చి 31తో ముగించకుండా మరో రెండు నెలల పాటు పొడిగించుకోవాలని చూస్తున్నారు. తన నిర్ణీత ఐదేళ్ల కాలపరమితిలో రెండు నెలల కాలాన్ని కోల్పయాను కాబట్టి ఆ మేరకు తన సర్వీసును మరో రెండు నెలలు పొడిగించుకోవాలని నిమ్మగడ్డ భావిస్తున్నారు. ఈ మేరకు తన ప్రతిపాదనలను రాష్ట్ర గవర్నర్‌ను పంపనున్నారని సమాచారం. ఒక వేళ గవర్నర్ ద్వారా పనికాకుంటే కోర్టుకు వెళ్లి తన పదవీకాలాన్ని తెచ్చుకోవాలని భావిస్తున్నారు. అయితే నిమ్మగడ్డను పదవి నుంచి తీసేసిన ఆ రెండు నెలల కాలానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం జీతం చెల్లించింది. ఈ కారణంగా ఆయనకు పదవీకాలం పొడగింపు సాధ్యం కాదు అని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. వచ్చేనెల 21వ తేదీతో పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. వెంటనే ఈనెల 22వ తేదీన మున్సిపల్ ఎన్నికలకు ఎస్ఇసి నిమ్మగడ్డ నోటిఫికేషన్ ఇస్తారని తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వానికి నిఘా వర్గాలు సమాచారాన్ని కూడా అందించినట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికలు ముగిసే లోపు జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఇలా వరుసగా ఎన్నికలు జరగుతూ ఉన్నందున తనను పదవిని కొనసాగించాలనే వాదనను కూడా ఎస్ఇసి ముందుకు తీసుకురానున్నారు. ఈ వాదనను కూడా వినిపించి కోర్టు నుంచి పదవీకాలం పొడగింపు పొందాలని నిమ్మగడ్డ స్థిరంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మార్చి 31 తర్వాత ఒక్కరోజు కూడా నిమ్మగడ్డ పదవిలో కొనసాగకుండా చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేయనుందని సమాచారం.

# కాపు కాసేది ఎవరు...

**కాకినాడ, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) :** తూర్పు గోదావరి జిల్లాలో కాపు సామాజికవర్గం ఇప్పుడు ఎవరి పక్షాన ఉంది ? ఎవరికి మొగ్గు చూపుతోంది? గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలకు నగారా మోగిన నేపథ్యంలో తూర్పులో బలమైన సామాజిక వర్గంగా ఉన్న కాపులు ఏ పార్టీకి ప్రాధాన్యం ఇవ్వనున్నారు? అనే అంశాలు ప్రధానంగా చర్చకు వస్తున్నాయి. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగకపోయినా.. నేరుగా పార్టీ ప్రభావం మాత్రం ఎక్కువగా ఉంటుంది. గత ఎన్నికల్లో టీడీపీ సానుకూల అభ్యర్థులు గ్రామ పంచాయతీల్లో క్లీన్ స్వీప్ చేశారు. ఇది తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపించింది. 2014 ఎన్నికలకు ముందు ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగిన పంచాయతీ ఎన్నికలు, జడ్పీటీసీలు, మండల ఎన్నికలు టీడీపీ స్వీప్ చేసేసింది.అప్పట్లో పంచాయతీ ఎన్నికలకు ముందు చంద్రబాబు చేసిన వస్తున్నా మీకోసం కలిసి వచ్చిందని అంటారు. ఈ క్రమంలో కాపుల రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నామన్న చంద్రబాబు పిలుపు కూడా అప్పట్లో వర్కవుట్ అయింది. అయితే తర్వాత పరిణామాలు మారాయి. మొత్తం 62 మండలాలు ఉన్న తూర్పు గోదావరిలో 1069 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2013 ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులు గుండుగుత్తుగా గెలుపు గుర్రం ఎక్కారు. ఇటు పశ్చిమగోదావరి జిల్లాలో 48 మండలాలకు మూడు జడ్పీటీసీలు మినహా అన్ని చోట్లా టీడీపీ విజయం సాధించింది అంటే ఆ పార్టీ ప్రభంజనం ఇక్కడ ఏ రేంజ్‌లో కొనసాగిందో అర్థమవుతోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో రెండు జిల్లాల్లో ఉన్న ఐదు ఎంపీ సీట్లతో పాటు పశ్చిమలో 15కు 15 సీట్లు ( ఒకటి బీజేపీతో) స్వీప్ చేసేసింది. అటు తూర్పులో ఐదు సీట్లు మినహా అన్ని చోట్లా సైకిల్ దూసుకుపోయింది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు పరిశీలకులు. అప్పట్లో కాపుల్లో సానుభూతి ఉంది. టీడీపీ తమకు న్యాయం చేస్తుందని కాపులు భావించారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తమకు న్యాయం జరగలేదని కాపులు నిర్ణయానికి వచ్చారు. చంద్రబాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది కాపులకు లబ్ధి కలిగేలా చేశారు. అయినా కాపులు టీడీపీని ఏ మాత్రం నమ్మలేదు. ఈ క్రమంలోనే గత ఎన్నికల్లో టీడీపీ ఘోరంగా దెబ్బతినింది. మరీ ఘోరం ఏంటంటే గోదావరి జిల్లాల్లో కాపుల ఓట్లు కొల్లగొట్టడంలో ట్రయాంగిల్ ఫైట్‌లో టీడీపీ మూడో స్థానానికి పడిపోయింది. జనసేన దెబ్బతో టీడీపీ చాలా నియోజకవర్గాల్లో మూడో స్థానంతో సరిపెట్టుకుంది కూడా. ఇక, అప్పటి నుంచి కూడా పార్టీ పుంజుకునేందుకు అవసరమైన వ్యూహాలు వేయడంలో ఈ రెండు జిల్లాల నాయకులు ఘోరంగా విఫలమయ్యారు. కీలకమైన నాయకులపై వ్యతిరేకత ఉన్నప్పటికీ వారినే చంద్రబాబు కొనసాగిస్తుండడం.. గత ఎన్నికల్లో ఓడిపోయిన వారు పార్టీకి దూరంగా ఉండడం, కాపులకు ప్రాతినిధ్యం వహించే టీడీపీ నాయకుడు ఎవరూ కనిపించక పోవడం వంటి ప్రధాన కారణలు ఇప్పుడు పంచాయతీ ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉందని అంటున్నారు పరిశీలకులు.

# గన్నవరంలో రగులుతున్న రాజకీయం

విజయవాడ, ఫిబ్రవరి 4, (ప్రజాపాలన) : కృష్ణాజిల్లాలో మారుతున్న రాజకీయ పరిణామాలు స్నేహితులను సైతం శత్రువులుగా మార్చేస్తున్నాయి. మంత్రి కొడాలి నాని, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు మధ్య వచ్చిన గ్యాప్.. ఇప్పుడు జిల్లాలోనే కాకుండా పార్టీలో కూడా హాట్ టాపిక్‌గా మారింది. అసెంబ్లీ ఎన్నికల ముందు స్నేహితులుగా ఉన్న వీరు వంశీ పార్టీ మార్పుతో వైరీ వర్గాలుగా మారిపోయారు..కొడాలి నాని, యార్లగడ్డ మధ్య వివాదానికి వంశీ కారణమయ్యారా అన్న చర్చ జిల్లాలో హాట్ హాట్ గా నడుస్తుంది.కొడాలి నాని గుడివాడ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఇప్పుడు మంత్రయ్యారు. కిందటి ఎన్నికల్లో గన్నవరం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన యార్లగడ్డ వెంకట్రావు మంత్రి నాని స్నేహితుడే. కొడాలి నాని చెప్పడం వల్లే ఎన్ఆర్ఐ యార్లగడ్డ కాస్తా వైసీపీ నేతగా మారారు. అలాంటిది ఇప్పుడు ఇద్దరు మిత్రుల మధ్య మాటలు లేవట. ఒకే కారులో తిరిగిన వారు ఇప్పుడు ముఖాలు కూడా చూసుకోవడం లేదని సమాచారం.గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి..మంత్రి కొడాలి నానికి కూడా మొదటి నుంచి స్నేహం ఉంది. వేర్వేరు పార్టీలలో ఉన్నా వారి మైత్రి కొనసాగింది. మొన్నటి ఎన్నికల్లో వంశీ చేతిలోనే యార్లగడ్డ ఓడిపోయారు. ఆ ఓటమి ఆయన్ని బాగా కుంగదీసింది. టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న వల్లభనేని వంశీ వైసీపీకి జై కొట్టడంతో మంత్రి కొడాలి నాని కీలక పాత్ర పోషించారు. వంశీని దగ్గరుండి సీఎం జగన్ చెంతకు తీసుకెళ్లారు కూడా. అసలే వంశీ చేతిలో ఓడి బాధలో ఉన్న యార్లగడ్డకు ఈ పరిణామాలు అస్సలు రుచించలేదట. ఎన్నికలు.. కౌంటింగ్ సమయంలో యార్లగడ్డ, వంశీల మధ్య నువ్వా నేనా అన్నట్టుగా మాటల తూటాలు పేలాయి. అలాంటి వంశీని మంత్రి కొడాలి నాని కాపు కాయడంపై యార్లగడ్డ మనస్తాపం చెందారు. వంశీ రూటు మార్చిన తర్వాత గన్నవరం వైసీపీ ఇంఛార్జ్ పదవిని వదులుకోవడంతోపాటు పార్టీ ఆఫీసును ఖాళీ చేశారు యార్లగడ్డ. రాజకీయాల్లో తనకీ పరిస్థితి రావడానికి మంత్రి కొడాలి నానే కారణమని ఆయన రగిలిపోతున్నారట. వంశీని తీసుకొచ్చే సమయంలో నాని తనకు కనీసం సమాచారం ఇవ్వలేదని సన్నిహితుల దగ్గర ఆవేదన చెందారట. ఈ పరిణామాలన్నీ జరిగి ఏడాది అవుతోంది. అప్పటి నుంచి మంత్రి కొడాలి నాని, యార్లగడ్డ మధ్య మటలు లేవని సమాచారం. గుడివాడలో కొడాలి ఎడ్ల పందాల పోటీలు పెడితే.. పోటీగా కానూరులో ఎడ్ల పందాలను నిర్వహించారు యార్లగడ్డ. దీంతో వీరిని చూసిన వాళ్లు.. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు.. శాశ్వత శత్రువులు ఉండరనడానికి ఉదాహరణగా చెబుతున్నారు.

# ఆరోజైనా రాధేశ్యామ్ టీజర్ రాబోతుందా..??

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పూజా హెగ్డే నాయకనాయికలుగా రూపొందుతున్న 'రాధేశ్యామ్' సినిమాకోసం దేశవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. జిల్ ఫేమ్ రాధా కృష్ణకుమార్ డైరెక్షన్ లో వస్తున్న ఈ పాన్ ఇండియా సినిమా నుండి రిలీజ్ చేసిన పోస్టర్లతోనే అంచనాలు పెంచేసింది రాధేశ్యామ్. ఎప్పుడెప్పుడు అప్డేట్ ఇస్తారా అంటూ ఆశగా చూస్తున్నారు డార్లింగ్ ఫ్యాన్స్. మిగతా హీరోల సినిమాలతో పోలిస్తే రాధేశ్యామ్ షూటింగ్ జరగబట్టి రెండేళ్ల పైనే అయింది. కానీ ఇప్పటివరకు రాధేశ్యామ్ టీజర్ బయటికి రాలేదు. ఇప్పటికే ఇండస్ట్రీలో అన్ని సినిమాల




రిలీజ్ డేట్స్ టీజర్స్ విడుదల చేసేసారు మేకర్స్. కానీ రాధేశ్యామ్ నుండి ఎలాంటి అప్డేట్స్ లేవని ఫ్యాన్స్ వాపోతున్నారు. టైటిల్ మోషన్ పోస్టర్స్ తప్ప ఇంతవరకు ఈ సినిమా గురించి ఎలాంటి సమాచారం లేదు. పీరియాడికల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న రాధేశ్యామ్ సినిమా 1950-60 కాలానికి చెందిన ప్రేమకథగా రూపొందుతుందని టాక్. విక్రమ్ ఆదిత్య అనే క్యారెక్టర్ లో ప్రభాస్ కనిపించనున్నాడు. ఈ సినిమాలో తెలుగే కాకుండా బాలీవుడ్ నటులు కూడా నటిస్తుండటంతో.. పాన్ ఇండియా మూవీగా ఐదు బాషలలో విడుదల కాబోతుంది. ఇటీవలే సినిమా షూటింగ్ పూర్తయిందని తెలుస్తుంది. అయితే ఎంతో ఆశగా సంక్రాంతికి రాధేశ్యామ్ టీజర్ విడుదల చేస్తారని అభిమానులు ఎదురుచూసారు. కానీ ఎప్పటిలాగే దర్శకనిర్మాతలు ప్రేక్షకులను నిరాశకు గురిచేశారు. కానీ సినిమా మాత్రం సమ్మర్ లో రిలీజ్ అవుతుందని ఇండస్ట్రీలో టాక్ నడుస్తుంది. తాజాగా ఈ నెలలో వాలంటైన్స్ డే రోజున రాధేశ్యామ్ టీజర్ రిలీజ్ చేస్తారని అంచనా వేస్తున్నారు. మరి జస్టిన్ ప్రభాకరణ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను యూవి క్రియేషన్స్ వారు నిర్మిస్తున్నారు.

# సర్కార్ వారు.. డౌన్ టు ఎర్త్ అంటే మరీ ఇంతగానా?



పరిశ్రమలో డౌన్ టు ఎర్త్ నేచర్ గురించి నిరంతరం ఆసక్తికరంగా చర్చించుకుంటారు. స్టార్ హీరోలు.. స్టార్ డైరెక్టర్లతో పాటు గొప్పగా ఎదిగిన ఎందరో మహానుభావులు పూర్తిగా ఒదిగి ఉండేందుకు ఇష్టపడతారు. ముఖ్యంగా ఈ స్వభావం మెగా స్టార్ చిరంజీవి నుంచి ఆ ఫ్యామిలీ హీరోలు అలవరుచుకున్నారన్న చర్చ నిరంతరం సాగుతుంటుంది. ఇక ఇండస్ట్రీలో బడా హీరోలు చాలా వరకూ డౌన్ టు ఎర్త్ స్వభావాన్ని కలిగి ఉన్నారు. అదంతా సరే కానీ.. ఇదిగో ఇక్కడ సీన్ పేపర్ పట్టుకుని అంతే డౌన్ టు ఎర్త్ నేచర్ ని చూపిస్తున్న ఆ డైరెక్టర్ ఎవరో తెలుసు కదా? ఈ సీన్ సర్కార్ వారి పాట ఆన్ లొకేషన్ కనిపించింది. అసలే దుబాయ్.. అక్కడ ఎండలు మండిపోతున్నాయి. సూర్యుడు భగభగ మండుతున్నాడు. అయినా దేనినీ లెక్క చేయక అలా నేలపై కూచుని పూర్తిగా తన పనిలో తాను నిమగ్నమయ్యారు పరశురామ్. ఆ పక్కనే మహేష్ కి అసిస్టెంట్ గొడుగు పట్టి నిలబడినా పరశురామ్ కి ఏ గొడుగూ లేదు. ఇక అంత ఎండలో పరశురామ్ ఎలాంటి సౌకర్యాన్ని ఆశించకుండా అంత డౌన్ టు ఎర్త్ నేచర్ ని ప్రదర్శిస్తున్న ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. అయినా స్టార్ డైరెక్టర్ హొదా వచ్చేసినా అంత సింప్లిసిటీనా..? డౌన్ టు ఎర్త్ ! అంటే ఇంత ఇదిగానా? అంటూ గీత గోవిందం అభిమానులు ఫీలవుతున్నారు. ఎట్టి పరిస్థితిలో 2022 సంక్రాంతి బరిలో సర్కార్ వారి పాటను బ్లాక్ బస్టర్ గా నిలబెట్టాలన్న పంతమే అతడిలో కనిపిస్తోంది. తన ఫేవరెట్ స్టార్ తో పని చేస్తుంటే ఎండా కొండా ఏదీ కనిపించడం లేదు మరి. ఆ అభిమానం మొండితనమే అతడికి పెద్ద ప్లస్ కానుందని భావించవచ్చు.

# మహానటికి అరుదైన 'కీర్తి'.. ఆనందంలో బ్యూటీ!

సౌత్ ఇండస్ట్రీలో టాలెంటెడ్ హీరోయిన్ గా తనదైన బ్రాండ్ క్రియేట్ చేసుకుంది అందాల నటి కీర్తి సురేష్. తెలుగులో 'నేను శైలజ' సినిమాతో ఎంట్రీ ఇచ్చి.. సావిత్రి బయోపిక్ 'మహానటి'తో ఏకంగా ఉత్తమ జాతీయ నటిగా అవార్డు అందుకుంది. ప్రస్తుతం తెలుగు తమిళ భాషల్లో సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా కంటిన్యూ అవుతోంది. తాజాగా.. అరుదైన ఘనత సాధించిందీ అమ్మడు. ప్రస్తుతం కీర్తి సురేష్ నటించిన రెండు తెలుగు సినిమాలు రిలీజ్ కి సిద్ధంగా ఉన్నాయి. అలాగే.. కోలీవుడ్లో సెల్వ రాఘవన్ తో కలిసి నటించిన 'సానికాయుధం' సినిమా కూడా రిలీజ్ కి సిద్ధమవుతోంది. మరో వైపు సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'సర్కారు వారి పాట' సినిమాలోనూ చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే స్టార్ట్ అయ్యింది. ఇదిలాఉంటే.. ఈ బ్యూటీ ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకుంది. గత ఏడాది ఇండియాలో అత్యంత ప్రతిభాశీలురైన నటీమణుల జాబితాను ఫోర్బ్స్ ప్రకటించింది. మొత్తం 30 మందితో కూడిన జాబితా రిలీజ్ చేయగా.. అందులో కీర్తి సురేష్ కి చోటు లభించింది. జాతీయ అవార్డు గ్రహీతగా ఇప్పటికే ఎంతో 'కీర్తి' పొందిన సురేష్.. ఇప్పుడు ప్రతిష్టాత్మక గౌరవాన్ని కూడా అందుకుంది. 2020 సంవత్సరానికి గానూ ఫోర్బ్స్ ఈ జాబితాను రిలీజ్ చేసింది. ఈ లిస్టులో సౌత్



ఇండియాను కీర్తికి మాత్రమే చోటు దక్కడం విశేషం. ప్రతీ సంవత్సరం ఫోర్బ్స్ దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తుంది. ఆన్లైన్ ద్వారా అప్లికేషన్స్ జ్యూరీ సిఫార్సులు రిసీవ్ చేసుకుంటుంది. ఈ విధంగా మూడు దశల వడపోత అనంతరం ఫైనల్ జాబితాను సిద్ధం చేస్తుంది. ఫోర్బ్స్ జాబితాలో తన పేరు ఉండటంపై కీర్తి సురేష్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ మేరకు ట్వీట్ చేసిన సుందరి.. విభిన్న పాత్రలతో ప్రయాణం చేస్తున్నందుకు తనకి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని పేర్కొంది. దీంతో.. కీర్తి సురేష్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

# త్వరలో గుంటూరుకు బాలయ్య బృందం..!

నందమూరి నటసింహం బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న కొత్త సినిమా ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. లాక్ డౌన్ కారణంగా మొన్నటివరకు షూటింగ్ నిలిపేసిన మేకర్స్ ఫిబ్రవరి రెండవ వారం నుండి కొత్త షెడ్యూల్ స్టార్ట్ చేయనున్నారట. అయితే తాజా సమాచారం ప్రకా రం.. డైరెక్టర్ బోయపాటి త్వరలో మొదలయ్యే షెడ్యూల్ గుంటూరు జిల్లాలో ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. ఇప్పటికే టీజర్ తో భారీ అంచనాలు క్రియేట్ చేసిన బాలయ్య - బోయపాటిల సినిమా గురించి ఎప్పుడు విడుదల అవుతుందా అని ఎదురుచూస్తున్నారు. అయితే మే 28న సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. బోయపాటి పై బాలయ్య అభిమానులకు ఎనలేని నమ్మకం. ఎందుకంటే వేరే హీరోలను ఎలా చూపించినా బాల



య్యను మాత్రం ఓ రేంజిలో చూపిస్తాడని భావిస్తున్నారు. ఇక మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాకు ఇంకా టైటిల్ ఏంటి అనేది రివీల్ చేయలేదు. అయితే బాలయ్య సరసన హీరోయిన్లుగా ప్రగ్యా జైస్వాల్ పూర్ణలు నటిస్తున్నారు. ప్రస్తుతం రెండు బ్లాక్ బస్టర్స్ అందించిన బోయపాటి శ్రీను దర్శకత్వంలో ముచ్చటగా మూడోసారి ఈ సినిమా చేస్తున్నాడు బాలయ్య. గతంలో వీరి కాంబినేషన్లో వచ్చిన సింహా లెజెండ్ సినిమాలు భారీ విజయాలు సాధించిన సంగతి తెలిసిందే. అయితే హ్యాట్రిక్ సినిమాగా రాబోతున్న బిబి3 సినిమా పై బాలయ్య అభిమానులు గట్టి నమ్మకంతో ఉన్నారు. ఈ సినిమాలో బాలయ్య డ్యూయెల్ రోల్ చేస్తున్నట్లు సమాచారం. మరి ఈసారి ఎలా చూపించనున్నాడో బోయపాటి అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నాడు. చూడాలి మరి అనుకున్న టైంలో సినిమాను రెడీ చేస్తారేమో!

# పూజా హెగ్డే బాలీవుడ్ మూవీ ఇంట్రెస్టింగ్ అప్డేట్



టాలీవుడ్ లో స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా దూసుకు పోతున్న ముద్దుగుమ్మ పూజా హెగ్డే. ఈ అమ్మడు వరుసగా టాలీవుడ్ లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూనే మరో వైపు బాలీవుడ్ లో కూడా నటిస్తూ వస్తున్నాడు. ఇప్పటికే అక్కడ ఈ అమ్మడికి మంచి గుర్తింపు ఉంది. మరోసారి బాలీవుడ్ లో ఎంటర్ టైన్ చేసేందుకు సిద్దం అయ్యింది. రణవీర్ సింగ్ హీరోగా బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న సిర్కస్ సినిమాలో ఈ అమ్మడు హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఫుల్ స్వింగ్ లో జరుగుతోంది. ఈ సినిమా రేంజ్ ను పెంచేందుకు గాను స్టార్ కమెడియన్ జానీ లివర్ ను నటింపజేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఈయన నటించనుండటంతో సిర్కస్ సినిమా పై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. ఈ సినిమా హిట్ అయితే పూజా హెగ్డే బాలీవుడ్ లో మరింతగా బిజీ అవ్వడం ఖాయం. కనుక జానీ లివర్ ఈ సినిమాలో ఎంట్రీ ఇవ్వడం అనేది పూజా హెగ్డే కెరీర్ కు ప్లస్ పాయింట్ అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక పూజా హెగ్డే తెలుగులో నటించిన 'మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్' మరియు రాధేశ్యామ్ సినిమాలు విడుదలకు సిద్దం అవుతున్నాయి. సిర్కస్ సినిమా ఈ ఏడాది జూన్ లేదా జులైలో విడుదలయ్యే అవకాశం ఉందంటున్నారు.

# ఎన్టీఆర్ సినిమాలో 'మన్మథుడు' బ్యూటీ.. ఎన్నాళ్లకెన్నాళ్లకూ..?!

'అరవింద సమేత' సినిమా తర్వాత జూనియర్ ఎన్టీఆర్ - త్రివిక్రమ్ కాంబినేషన్లో మరో సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ ఆర్ట్స్ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నందమూరి కళ్యాణ్ రామ్ ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మాతలుగా



వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి పలు విషయాలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ మూవీ కోసం "అయిననూ పోయిరావలె హస్తినకు" అనే టైటిల్ ను ఫిలిం చాంబర్లో రిజిష్టర్ చేయించారనే ప్రచారం కొంత కాలంగా సాగుతోంది. ఇదిలా ఉంటే.. ఈ చిత్రానికి సంబంధించిన మరో లేటెస్ట్ అప్ డేట్ కూడా తెరపైకి వచ్చింది. ఇది మీడియాతోపాటు సోషల్ మీడియాలోనూ వైరల్ అవుతోంది. అదే.. నాగార్జున 'మన్మథుడు' సినిమాలో నటించిన హీరోయిన్ గురించి. ముచ్చటగా మూడు సినిమాల్లో కనిపించి నటనకు టాటా చెప్పేసి వెళ్లిపోయిన అన్షు.. ఈ చిత్రంలో నటించనుందని ప్రచారం సాగుతోంది. ఎన్టీఆర్ సినిమాలో ఓ కీలకపాత్రను ఆఫర్ చేసినట్టు సమాచారం. ఈ విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ 'ఆర్ఆర్ఆర్' సినిమాతో.. రానా-పవన్ కళ్యాణ్ సినిమాతో త్రివిక్రమ్ (స్క్రీన్ప్లే డైలాగ్స్) బిజీగా ఉన్నారు. వీరిద్దరూ ఫ్రీ అయిన తర్వాత.. తమ చిత్రం పట్టాలెక్కనుంది.

# సన్నీ కిర్రాకు తురుము లుక్కు చూడతరమా?



వేడిగా వయ్యారాల్ని వడ్డించడమెలాగో శృంగార తార సన్నీలియోన్ కి తెలిసినంతగా వేరొకరికి తెలీదేమో! నిరంతరం సోషల్ మీడియాల్లో హీట్ పెంచే ఏదో ఒక వ్యాపకంతో ఇటీవల టచ్ లోకి వస్తోంది. ఇంతకుముందు భర్త డేనియల్ కోసం అత్త మామల్ని సేవ చేసుకునేందుకు అమెరికా వెళ్లిపోయిన సన్నీ తిరిగి లాక్ డౌన్ అనంతరం ఇండియాకి వచ్చేసింది. ఈసారి మునుపటి కంటే కాస్త భిన్నంగా ఉత్సాహంగా దూసుకొస్తోంది. ప్రస్తుతం సొంత లేబుల్ స్టార్ స్టక్ సౌందర్య ఉత్పత్తుల్ని ప్రమోట్ చేసుకుంటూ బిజీగా ఉన్న ఈ భామ సడెన్ గా రెండు మూడు చిత్రాలకు సంతకాలు చేసింది. యష్ రాజ్ ఫిలింస్‌లో ఓ హారర్ చిత్రంలో నటిస్తున్న ఈ బ్యూటీ... ఇతర ప్రాజెక్టులపైనా దృష్టి సారించిందట. అంతకు ముందే ఇదిగో ఇలా అదిరిపోయే ఫోటో ట్రీట్‌తో ఇన్ స్టాని షేక్ చేస్తోంది. తాజాగా అల్ట్రా మోడ్రన్ లుక్‌తో యూత్ కి మెంటలెక్కిం చింది. అసలే మండే ఎండలో ఈత కొట్టి కొలను అంచున అంత తమకంగా నిలబడిన సన్నీని చూస్తే సూర్యుడికైనా మతి చెడుతుం దేమో! అప్పుడే తడిసి ముద్దయి ఒడ్డుకు చేరు కుంది. ఆ అం దాల దేహాశిరుల్ని కప్పేస్తూ టవల్స్ చుట్టుకొ చ్చింది. ఇక ఆ అల్ట్రా మోడ్రన్ కీనూ రీవ్స్ మ్యాట్రిక్స్ కళ్లద్దం వ్వావ్ కిరాక్ అనిపిం చేస్తోంది. సన్నీని ఇలా చూస్తే కుర్రాళ్ల మతి చెడి ఏదో అవ్వడం ఖాయంగానే కనిపిస్తోంది. అన్నట్టు సన్నీ నటి స్తున్న సౌత్ పాన్ ఇండియా మూవీ వీరమాదేవి ఉన్నట్టా లేనట్టా..? ఇంతకీ ఈ మూవీ ఎప్పటికి వస్తుందో కానీ ఐపు లేదేమిటో!

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com